

# చైతన్యరథం



సమాజమే దేవాలయం, ప్రజలే దేవుళ్ళు

**Voice of the leader**

సమాజంలో కులవ్యవస్థ నిర్మూలన, స్త్రీ పురుషులకు సమాన హక్కుల కోసం ఎంతగానో పోరాడిన సామాజిక విప్లవయోధుడు మహాత్మా జ్యోతిరావ్ పూలే. ఆ మహానుభావుడి స్ఫూర్తిగానే తెలుగుదేశం పార్టీ బిసిల అభ్యున్నతి కోసం నిరంతరం కృషి చేస్తోంది. పూలే జయంతి సందర్భంగా ఆ మహాశయుని స్మృతికి నివాళి.

FIRST MULTIMEDIA E-PAPER IN ANDHRA PRADESH



జగన్ స్వార్థ రాజకీయాలకు దళితులు బలి: జవహర్ 10



9

తెలుగు ప్రతిష్టకు చిరునామా రామోజీరావు : అయ్యన్నపాత్రుడు



వివేక హత్యపై ఎంత మందిని ఏమారుస్తారు : బిటెక్ రవి VI

## సమిష్టిగా కదం తొక్కుతున్న టిడిపి శ్రేణులు



**నేటి నుంచి ఉమ్మడి కృష్ణాలో చంద్రబాబు పర్యటన**

**విజయవంతానికి పార్టీ శ్రేణుల సమిష్టి కృషి**

**నిమ్మకూరులో ఎన్టీఆర్ శతజయంతి సన్నాహక కార్యక్రమం**

**గుడివాడలో అంబేద్కర్ జయంతి**

ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు నేటి నుంచి మూడురోజుల పాటు ఉమ్మడి కృష్ణా జిల్లాలో పర్యటన జరుపనున్నారు. ఇప్పటి వరకు ఉత్తరాంధ్ర, గోదావరి, ప్రకాశం, నెల్లూరు, గుంటూరు జిల్లాలలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ప్రజల నుంచి అద్భుత స్పందన లభించింది. ఉమ్మడి కృష్ణా పరిధిలోని మచిలీపట్నం, గుడివాడ, నూజివీడు నియోజకవర్గాలలో చంద్రబాబు పాల్గొననున్న ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని భారీస్థాయిలో విజయవంతం చేసేందుకు టీడీపీ శ్రేణులు సమిష్టిగా కృషిచేస్తున్నాయి. ప్రధానంగా గుడివాడ నియోజకవర్గం లో జరుగనున్న కార్యక్రమంపై అందరి దృష్టి వుంది. టీడీపీపై చౌకబారు విమర్శలు చేస్తూ పదేపదే నోరు పారేసుకునే మాజీమంత్రి కొడాలి నానికి గట్టిగా బుద్ధి చెప్పేందుకు టీడీపీ శ్రేణులు కృతనిశ్చయంతో వున్నాయి. అందుకోసం ఆ నియోజకవర్గంలో హేమాహేమీలుగా పేరొందిన నాయకులందరూ ఒకే వేదికపైకి వచ్చి సమిష్టిగా కృషి చేస్తుండటం శుభపరిణామంగా భావిస్తున్నారు. గతంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమం జరిగిన నియోజకవర్గాలలో చంద్రబాబు పర్యటనలకు జనం పోటెత్తటంతో అక్కడి అధికారపార్టీ నాయకులకు ఇబ్బందికర పరిణామాలు తలెత్తాయి. అధికారపార్టీ అధినేత ఆయా నియోజకవర్గాలలో నాయకులపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసినట్లు వార్తలు వెలువడ్డాయి. ఈ నేపథ్యంలోనే తాజాగా చంద్రబాబు పర్యటన జరుగనున్న IV లో

## దూదేకుల ముస్లింలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం

**- నారా లోకేష్ హామీ**



- **ఆదరణ పథకం ద్వారా పనిముట్లు అందజేత ఇస్లామిక్ బ్యాంకు ఏర్పాటు**
- **మైనారిటీ సంక్షేమంపై చర్చకు అంజాద్ బాషా సిద్ధమా?**
- **విద్యార్థులకు శాశ్వత కులధృవీకరణ సర్టిఫికేట్‌లు**
- **దూదేకుల ముస్లిం ప్రతినిధులతో నారా లోకేష్ ముఖాముఖి**

దూదేకుల ముస్లింలకి 2024 చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం తాడిపత్రి నియోజకవర్గం పెదపప్పూరు శివార్లలో దూదేకుల ముస్లిం ప్రతినిధులతో లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఎదుర్కొంటున్న పలు సమస్యలను లోకేష్ దృష్టికి తీసుకెళ్లారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. దూదేకుల ముస్లింలకు రాజకీయ ప్రాధాన్యత ఇచ్చింది టీడీపీ. 1999 నాగుల్ మీరాకి ఎమ్మెల్యే సీటు ఇచ్చాం. చమన్‌కి జెడ్పీ ఛైర్ పర్సన్ పదవి ఇచ్చింది టీడీపీ. నాగుల్ మీరాకి పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ ఛైర్మెన్ పదవి ఇచ్చింది టీడీపీ అని లోకేష్ వివరించారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే దూదేకుల ముస్లింలను పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దుతాం. నియోజకవర్గాల్లో ఏర్పాటు చేసే ఇండస్ట్రియల్ క్లస్టర్స్ లో దూదేకుల ముస్లింలకి ప్రత్యేకంగా భూములు కేటాయిస్తామని చెప్పారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదరణ IV లో

## ఇసుక అక్రమాలకు అడ్డుకట్ట వేస్తాం

**- నారా లోకేష్ వెల్లడి**

టిడిపి అధికారంలోకి రాగానే ఇసుక అక్రమాలకు అడ్డుకట్ట వేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధానకార్యదర్శి నారా లోకేష్ వెల్లడించారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం తాడిపత్రి నియోజకవర్గం లోని పెదపప్పూరు గ్రామస్థులు లోకేష్ ను కలిసి సమస్యలపై విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. ఇసుక అక్రమాలకు పాల్పడిన వారితో పాటు వారికి సహకరించిన వారిపైన సైతం కఠినచర్యలు తీసుకుంటామని చెప్పారు. జగన్మోహనరెడ్డి ఇసుకపై రోజుకు రూ. 3 కోట్లు అక్రమ సంపాదన చేయాలనే లక్ష్యంతో ముందుకు వెళుతున్నాడు అని ఆరోపించారు. రాష్ట్రంలోని ప్రకృతి వనరులను దోపిడీ చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వైసీపీ దోపిడీ విధానాలను ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడుతున్నారని లోకేష్ చెప్పారు. రాజమండ్రీ సీతానగరం లో ఇసుక అక్రమాలపై ప్రశ్నించిన దళిత యువకుడు వరప్రసాద్ కు వైసీపీ నాయకులు గుండు కొట్టించారని ఆరోపించారు. పెదపప్పూరు గ్రామంలో నీటికొరత లేకుండా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.



అర్ధరాత్రి ఒంటేలుకు లెగిసి, ఇంటిముందు స్టిక్కర్లు చూసి జడుసుకు చచ్చాడండీ!

## టిడిపి హయాంలోనే ముస్లింల అభివృద్ధి

**ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనల్లో పాల్గొన్న చంద్రబాబు**



రంజాన్ మాసం అంటే క్రమశిక్షణ, సేవ కు నిదర్శనమని, ఖురాన్ ఆవిర్భవించిన పవిత్ర నెల అని టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం మంగళగిరిలో టిడిపి జరిగిన ఇ ఫ్తార్ విందులో ఆయన మాట్లాడారు. తాను 40 ఏళ్లుగా రంజాన్ పండుగ లో భాగస్వామిని అవుతున్నానని, నాడు సిఎంగా ఉన్న సమయంలో హైదరాబాద్ లో మత సామరస్యాన్ని కాపాడింది తెలుగు దేశం పార్టీ అని గుర్తు చేశారు. ఉర్దూను రెండో అధికార భాషగా చేసిన తమ ప్రభుత్వమేనని ఆయన పేర్కొన్నారు. టిడిపి V లో

# తాడిపత్రి యువగళంలో జన ప్రభంభజనం!

**అడుగడుగునా నీరాజనాలు, నినాదాల హెూరు - జెసి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో అపూర్వస్వాగతం - పాదయాత్ర పొడవునా వెల్లువెత్తిన సమస్యలు**





తాడిపత్రి నియోజకవర్గంలో యువగళం పాదయాత్రకు జనం పోటెత్తారు. 67వరోజు యువగళం పాదయాత్ర ఉలికుంటపల్లి క్యాంప్ సైట్ నుంచి ప్రారంభమైంది. పాదయాత్ర ప్రారంభానికి ముందు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి యువనేత నివాళులర్పించారు. సింగంగుట్టపల్లి వద్ద పాదయాత్ర తాడిపత్రి





నియోజకవర్గంలో ప్రవేశించగానే నియోజకవర్గ ఇన్ దార్జి జెసి ప్రభాకర్ రెడ్డి నేతృత్వంలో వేలాది కార్యకర్తలు యువనేతకు ఎదురేగి ఘనస్వాగతం పలికారు. బాణాసంచా పేలుళ్లు, కార్యకర్తల కేరింతలకు ఆ ప్రాంతమంతా హెూరెత్తింది. అడుగడుగునా యువనేతపై పూలవర్షం కురిపించారు. జై లోకేష్, జై టిడిపి నినాదాలతో హెూరెత్తించారు. పాదయాత్ర సింగంగుట్టపల్లి వద్ద అట్టహాసంగా తాడిపత్రి నియోజకవర్గంలోకి అడుగుపెట్టింది. వేలాది మంది టీడీపీ



కార్యకర్తలు యువనేత నారా లోకేష్ కు నీరాజనాలు పలికారు. వరదాయపల్లి వద్ద బెస్త సామాజికవర్గ ప్రజలు యువనేతకు తమ సమస్యలు చెప్పి, వినతిపత్రం ఇచ్చారు. పెదపప్పూరు శివార్లలో దూదేకుల సామాజికవర్గంతో ముఖాముఖి సమావేశమై వారి సాధకబాధకాలు తెలుసుకున్నారు. భోజన విరామం అనంతరం బుడగ జంగం/బేడ సామాజికవర్గీయులతో సమవేశమై సమస్యలు తెలుసుకున్నారు. పెదపప్పూరు పోలీస్ స్టేషన్ సమీపంలో రజకులను వారు ఎదుర్కొంటున్న సమస్యలపై అడిగి తెలుసుకున్నారు. పెదపప్పూరు జెడ్పీ హైస్కూల్ వద్ద విద్యార్థులు, స్థానికులతో భేటీ అయ్యారు. పసలూరులో స్థానికులు తాము ఎదుర్కొంటున్న సమస్యలు, రోడ్ల స్థితిగతులపై యువనేతకు వినతిపత్రం సమర్పించారు. పసలూరు వద్ద మీతూరు-మిడతూరు డబల్ రోడ్డు సమస్యలపై స్థానికులు యువనేతకు సమస్యలు వివరించారు. వేలాది ప్రజలు పాదయాత్రలో వెంట నడువగా ఉత్సాహంగా సాగిన యాత్ర... సాయంత్రం పసలూరులోని విడిది కేంద్రానికి చేరుకుంది.

**యువనేత ఎదుట వ్యక్తమైన అభిప్రాయాలు:**



**చెరువులో మట్టికి రూ.4వేలు వసూలు చేస్తున్నారు!**

**- హరినాథ్, రైతు, రాయలచెరువు**

పది ఎకరాల్లో పత్తి, మొక్కజొన్న సాగుచేస్తున్నా. మద్దతు ధర పేరుకేగానీ ఎక్కడా కొనుగోలు చేయడం లేదు. పంట పెట్టుబడులు పెరిగిపోయి వ్యవసాయం లాభసాటిగా లేదు. ఇద్దరు బిడ్డలు ఉన్నారు. పెద్దమ్మాయి గత ఏడాది డిగ్రీ పూర్తిచేసింది. ప్రభుత్వం నుంచి ఫీజు రీఎంబర్స్ మెంట్ వస్తుందని చివరిదాకా ఎదురుచూశాం. ప్రభుత్వం రీఎంబర్స్ మెంట్ ఇవ్వకపోవడంతో చివరకు ఫీజుతోపాటు మరో 5వేలరూపాయలు అదనంగా కట్టి సర్టిఫికెట్లు తెచ్చుకోవాల్సి వచ్చింది. పొలానికి రాయల చెరువు నుంచి మట్టి తెచ్చుకోవాలంటే టిప్పర్ కు రూ.4వేలు అడుగుతున్నారు. అదేమని అడిగినందుకు నాపై 3 కేసులు పెట్టారు. వైసిపి నాయకుల వ్యవహారం దుర్మార్గంగా ఉంది. ప్రశ్నిస్తే దాడులకు తెగబడుతున్నారు. గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితులు చూడలేదు.



**అరాచకాలు చూసి పరిశ్రమలు రావడంలేదు**

**-విజయ్, నిరుద్యోగి, తాడిపత్రి.**

నేను గత ఏడాది బి.టెక్ పూర్తిచేసి జాబ్ కోసం వెదుకుతున్నారు. ఈ ప్రభుత్వం వచ్చాక వైసిపినేతలు



చీటికిమాటికీ గొడవలు పడటం, దాడులు చేస్తుండటంతో ఎక్కడా ప్రశాంతమైన వాతావరణం లేదు. ఈ అరాచకం కారణంగా మా ప్రాంతంలో పరిశ్రమలు పెట్టేందుకు ఎవరూ ముందుకు రావడం లేదు. అడుగడగునా రాజకీయ జోక్యం మా ప్రాంతం వెనుకబాటుకు ప్రధాన కారణంగా ఉంది. చంద్రబాబునాయుడు సిఎం అయితేనే మళ్లీ రాయలసీమ ప్రాంతం వ్యవసాయం, పారిశ్రామిక రంగాల్లో అభివృద్ధి సాధిస్తుంది. మాలాంటి వాళ్లు ఉద్యోగాల కోసం పొరుగురాష్ట్రాలకు వలస వెళ్లాల్సిన అవసరం ఉండదు.



**ధరలన్నీ పెరిగాయి, బతుకు భారంగా ఉంది!**

**-బ్రహ్మయ్య, టైలర్, నాగులాపురం.**

నేను టైలర్ వృత్తిలో ఉన్నాను. వ్యాపారాలు తగ్గిపోవడంతో గతంలో మాదిరి బట్టలు కుట్టించుకోవడం లేదు. గతంలో రోజుకు రూ.700 వరకు ఆదాయం వచ్చేది. ప్రస్తుతం 300 రావడమే గగనంగా ఉంది. పైగా ఇప్పుడు రేట్లన్నీ పెరిగిపోయాయి. ఇద్దరు బిడ్డలు ఉన్నారు. చాలీచాలనీ ఆదాయంతో బతుకుబండి లాగడం కష్టంగా ఉంది. రేషన్ బండి వచ్చినరోజు పనులన్నీ

# తాడిపత్రి యువగళంలో జన ప్రభంభజనం!





(I తరువాయి)

ఆపుకొని వెళ్లి రేషన్ తీసుకోవాలి. పొరపాటున ఆరోజు తీసుకోలేకపోతే మళ్లీ రేషన్ రాదు. గతంలో మాకు సమయం ఉన్నపుడు వెళ్లి తీసుకునే వాళ్లం. డీలర్ దగ్గర రేషన్ తీసుకునే విధానమే బాగుండేది.

**నారా లోకేష్ ను కలిసిన చినపప్పూరు గ్రామస్తులు**

తాడిపత్రి నియోజకవర్గం చినపప్పూరు గ్రామస్తులు తాము ఎదుర్కొంటున్న సమస్యను యువనేత నారా లోకేష్ దృష్టికి తెచ్చారు. చినపప్పూరు వద్ద పెన్నానదిపై ఉన్న వంతెన పూర్తిగా దెబ్బతింది. భారీ వర్షాలు వచ్చిన సమయంలో వంతెనపై రాకపోకలు చాలా ఇబ్బందిగా ఉంది. గతేడాది కురిసిన వర్షాలకు వంతెన పూర్తిగా పాడైపోయింది. గతేడాది వరదల సమయంలో పెన్నానదిలో ఐదురుగు మరణించారు. పాడైపోయిన వంతెనను పునరుద్ధరించి మా గ్రామాన్ని ఆదుకోవాలి.

**యువనేత నారా లోకేష్ స్పందిస్తూ...**

రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక ప్రాజెక్టులు, బ్రిడ్జిల నిర్వహణను పూర్తిగా నిర్లక్ష్యం చేశారు. ఫలితంగా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి 61మంది అమాయకులు ప్రాణాలు కోల్పోయారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే చినపప్పూరు పెన్నానదిపై వంతెనకు అవసరమైన మరమ్మతులు చేయిస్తాం. రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చర్యలు



తీసుకుంటాం.

**యువనేతను కలిసిన పసలూరు గ్రామస్తులు**



తాడిపత్రి నియోజకవర్గం పసలూరు గ్రామస్తులు యువనేత లోకేష్ ను కలిసి తాము ఎదుర్కొంటున్న సమస్యలను విన్నవించారు. గత ప్రభుత్వంలో నీతూరు నుండి మిడుతూరు వరకు రెండు లైన్ల రోడ్డుకు నిధులు కేటాయించారు. 2019లో వైసీపీ ప్రభుత్వం వచ్చి ఆ నిధులను రద్దు చేసింది. మాకు రోడ్డు సదుపాయం కల్పించాలని అడిగినా ఎవరూ పట్టించుకోవడం లేదు. మీరు అధికారంలోకి వచ్చిన వెంటనే మా గ్రామానికి రోడ్డు నిర్మించాలి.

**యువనేత నారా లోకేష్ స్పందిస్తూ....**

జగన్మోహన్ రెడ్డికి దాచుకోవడం, దోచుకోవడంపై ఉన్న శ్రద్ధ రోడ్లపై లేదు. పనులు ప్రారంభమయ్యే నాటికి ప్రభుత్వం మారడంతో పనులు నిలచిపోయాయి. టిడిపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన పసలూరు గ్రామస్తుల విజ్ఞప్తి మేరకు రోడ్డు నిర్మిస్తాం.











# ధర్మవరం కబ్జాల్లో అబ్బాయి కేటు..

### తాడిపత్రి దోపిడీల్లో బాబాయ్ సెప "రేటు"

యువగళం పాదయాత్రలో అబ్బాయ్ ధర్మవరం ఎమ్మెల్యే గుడ్ మార్నింగ్ కేటు కబ్జాలు చూశాం. తాడిపత్రి వచ్చాం. అబ్బాయి ఏక్ నంబర్ సెటిల్మెంట్లు అయితే, ఇక్కడ బాబాయ్ దశ్ నంబర్ దందా. అబ్బాయి కేతిరెడ్డి కేటు అయితే బాబాయ్ కేతిరెడ్డి దోపిడీలో సెప "రేటు". తాడిపత్రి నియోజకవర్గం పెద్దవప్పూరు మండలం పెన్నానదిలో పెద్దారెడ్డి మాఫియా పెద్దఎత్తున ఇసుక తవ్వి తరలించే రీచ్ వద్ద సెల్ఫీ దిగాను. ఇసుక తవ్వకాలకు10 ఎకరాలు కేటాయిస్తే, అంతకంటే ఎన్నో రెట్ల అధిక విస్తీర్ణంలో ఇసుక తవ్వకాలు జరిపి బాబాయ్ గ్యాంగ్ కోట్లు దండుకుంటోంది. ఈ విషయం మీద పోరాటం చేసిన మాజీ ఎమ్మెల్యే జెసీ ప్రభాకర రెడ్డి మీద అక్రమ కేసులు బనాయించి హింసించారు. ప్రతి రోజు ఈ రీచ్ నుండి సుమారుగా 150 టిప్పర్ల ఇసుక తరలిస్తోంది ఈ ముఠా. ధర్మవరం లో అబ్బాయ్ ఇసుక దోపిడిలో అడ్డంగా దొరికిపోవడంతో బాబాయ్ పెద్దారెడ్డి కాస్త జాగ్రత్త పడ్డాడు. నా పాదయాత్ర అటుగా వెళ్తుంది అని తెలిసి రెండు రోజుల క్రితమే రీచ్ బంద్ చేసి దుకాణం సర్దేసాడు. కానీ చేసిన ప్రకృతి విధ్వంసం ఎక్కడికి పోతుంది? ఇవిగో గుడ్ మార్నింగ్ కేటు బాబాయ్ ఇసుక మాఫియాకి సంబంధించిన ఆధారాలు.

# ముంపు బాధితులకు పరిహారం అందజేస్తాం

### - నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చిన ఏడాదిలోగా చాగల్లు రిజర్వాయర్ బాధితులకు పరిహారం అందిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా తాడిపత్రి నియోజకవర్గంలోని తబ్బుల, సింగనగుట్టపల్లె గ్రామస్తులు లోకేష్ ను కలిసి వారి సమస్యలపై విన్నవించారు. చాగల్లు రిజర్వాయర్ కారణంగా తమ గ్రామాలు ముంపుకు గురవుతున్నాయని, ప్రభుత్వం నుంచి రావాల్సిన పునరావాస, పరిహారం అందటం లేదని, ఇళ్ళ నిర్మాణాలకు సంబంధించి బిల్లులను సైతం వైసీపీ ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిందని, వాటిని ఇప్పించాలని వారు లోకేష్ కు విజ్ఞప్తి చేశారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. చాగల్లు రిజర్వాయర్ ముంపు బాధితులను ఆదుకునే బాధ్యత తెలుగుదేశం పార్టీ తీసుకుంటుందని హామీ ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక నెలరోజుల్లో పరిహారం ఇప్పిస్తామని చెప్పిన వైసీపీ నాయకులు నాలుగేళ్లు అయినా పట్టించుకోకుండా మొఖం చాటేస్తున్నారు అని విమర్శించారు.



# హిజ్రాల పెన్షన్‌లు పునరుద్ధరిస్తాం

### నారా లోకేష్ హామీ

టీడీపీ అధికారంలోకి వచ్చాక హిజ్రాలకు పెన్షన్లను పునరుద్ధరిస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం తాడిపత్రి నియోజక్వర్గం లోని పెదవప్పూరు గ్రామంలో హిజ్రాలు లోకేష్ ను కలిసి వారి సమస్యలు విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. హిజ్రాలకు వైసీపీ ప్రభుత్వం నిలిపేసిన సంక్షేమ పథకాలన్నీ పునఃప్రారంభిస్తామని లోకేష్ చెప్పారు. హిజ్రాల సమస్యల్ని దేశంలో మొదటిసారిగా గుర్తించి పెన్షన్లు ఇచ్చిన వ్యక్తి చంద్రబాబు అని లోకేష్ వెల్లడించారు. 2018 జనవరిలో జీ.ఎంఎస్-7 ద్వారా రాష్ట్రంలోని సుమారు 30వేల మంది హిజ్రాలకు పెన్షన్లు మంజూరు చేశారని చెప్పారు. టీడీపీ హయాంలో రాష్ట్ర బడ్జెట్లో హిజ్రాల సంక్షేమం కోసం రూ.20కోట్లు కేటాయించిన ఘనత చంద్రబాబుకే దక్కుతుందన్నారు. ఇళ్ల స్థలం, సొంత ఇళ్లు లేనివారికి తప్పకుండా ఇళ్ల స్థలాలు, ఇళ్లు మంజూరు చేస్తామని, స్వయం ఉపాధిని కోరుకునే హిజ్రాలను ప్రోత్సహిస్తాం. ఉపాధి అవకాశాలు కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.



# అధికారంలోకి రాగానే జీవో నం.217 రద్దు చేస్తాం

### బెస్తాసామాజిక వర్గీయులకు నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే జీవో నం.217 ను రద్దుచేస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం తాడిపత్రి నియోజకవర్గంలోని వరదాయపల్లే బెస్త సామాజిక వర్గ నేతలు లోకేష్ ను కలిసి వారి సమస్యలపై విన్నవించారు. వైసీపీ ప్రభుత్వం జీవో నం.217 తీసుకు వచ్చి తమ పొట్టకొడుతోందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. దానిపై లోకేష్ సానుకూలంగా స్పందిస్తూ అధికారంలోకి రాగానే రద్దు చేస్తామని హామీ ఇచ్చారు. చెరువులలో పెంచుకునేందుకు చేపపిల్లలను సబ్సిడీపై అందించి బెస్త సామాజిక వర్గ అభివృద్ధికి సహకరిస్తామని చెప్పారు. వైసీపీ మంత్రులు, ఎమ్మెల్యేలు రౌడీల్లా వ్యవహరిస్తున్నారని వారిని చూసి కిందిస్థాయి కార్యకర్తలు రెచ్చిపోతున్నారు అని ఆరోపించారు. పేదల రక్తాన్ని జలగల్లా పీల్చేస్తున్నారని విమర్శించారు. ఉపాధి మార్గాలు చూపించాల్సిన జగన్ రెడ్డి వారి రక్తాన్ని పీలుస్తూ, వారు నోటికాడ కూడా లాక్కుని రాక్షసానందం పొందుతున్నారని ధ్వజమెత్తారు.

# బేడ, బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికేట్‌లు ఇస్తాం

### నారా లోకేష్ హామీ



టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే బేడ, బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికేట్లు ఇస్తామని తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. ఎస్సీలకు అందే అన్ని సంక్షేమ కార్యక్రమాలు బేడ/ బుడగ జంగాల కు అమలు చేస్తామన్నారు. యువగళం పాద్దయాత్రలో భాగంగా మంగళవారం తాడిపత్రి నియోజకవర్గం పెదపప్పూరు శివార్లలో బేడ,బుడగ జంగాల ప్రతినిధులతో నారా లోకేష్ ముఖాముఖి నిర్వహించారు. బేడ, బుడగ జంగాల కు గతంలో ఎస్సీ కుల ధృవీకరణ పత్రాలు ఇచ్చేవారు, కానీ 2008 లో 144 జీఓ తీసుకొచ్చి మీకు తీరని అన్యాయం చేశారని లోకేష్ చెప్పారు. మీ సమస్యలు తెలుసుకున్న తరువాత టిడిపి హయాంలో చంద్రబాబు గారు జేసీ మిశ్రా కమిషన్ వేశారని లోకేష్ ఆ ప్రతినిధులకు తెలిపారు. 13 జిల్లాలో పర్యటించిన జేసీ మిశ్రా కమిషన్ బేడ/ బుడగ జంగాల కు అనుకూలంగా రిపోర్ట్ ఇచ్చిందని, బేడ, బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చాలనే రిపోర్ట్ ను టిడిపి ప్రభుత్వం కేంద్రానికి పంపిందని లోకేష్ చెప్పారు. ఈ లోపు బేడ, బుడగ జంగాలకు ఇబ్బంది లేకుండా ఉండాలి అని చంద్రబాబు ఎస్సీలకు అందే అన్ని సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసినట్టు తెలిపారు. ఆ తరువాత ప్రభుత్వం మారింది. అధికారంలోకి వచ్చిన వెంటనే ఎస్సీ సర్టిఫికేట్ ఇస్తానని జగన్ మిమ్మలని మోసం చేశాడని విమర్శించారు. నాలుగేళ్లు బేడ/ బుడగ జంగాలను గాలికి వదిలేసి వైసిపి ప్రభుత్వం ఇంకో కమిషన్ వేసి కాలయాపన చేస్తుందని విమర్శించారు. బేడ, బుడగ జంగాలకు టిడిపి హయాంలో ఇచ్చిన సంక్షేమ కార్యక్రమాలను కూడా జగన్ ప్రభుత్వం ఆపేసిందని చెప్పారు. బేడ, బుడగ జంగాల పిల్లల చదువుకు సహాయం అందిస్తామని హామీ ఇచ్చారు.

# దూదేకుల ముస్లింలకు చట్టసభల్లో ప్రాతినిధ్యం







(మొదటిపేజి తరువాయి)
పథకం ద్వారా దూదేకుల ముస్లింలకు పనిముట్లు అందజేస్తామని హామీ ఇచ్చారు. టిడిపి హయాంలో నూర్ బాషా ఫెడరేషన్ ఏర్పాటు చేసి 40 కోట్ల రూపాయల నిధులు కేటాయించినట్లు చెప్పారు. వైసిపి నూర్ బాషా కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఒక్క రూపాయి నిధులు కేటాయించలేదు. ఒక్క రుణం ఇవ్వలేదన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం. వక్ఫ్ భూములు కాపాడటానికి వక్ఫ్ బోర్డు కి జ్యుడిషియల్ పవర్ కల్పిస్తామని వెల్లడించారు. ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తాం అని జగన్ మోసం చేశారన్నారు. దేశంలోనే మొదటి మైనార్టీ కార్పొరేషన్ ఏర్పాటు చేసింది టిడిపి. హజ్ హౌస్ లు నిర్మించింది టిడిపి. హజ్ యాత్రకు సహాయం చేసింది టిడిపి. ఉర్దూ యునివర్సిటీ ఏర్పాటు చేసింది. ఉర్దూ టీచర్ పోస్టులు భర్తీ చేసింది టిడిపి. రంజాన్ తోఫా ఇచ్చింది టిడిపి. దుల్హన్ పథకం. దుకాన్ మకాన్ కార్యక్రమం అమలు చేసింది టిడిపి. మసీదులు, ఈద్గాల అభివృద్ధి కి నిధులు కేటాయించింది టిడిపి. ఖబర్ స్తాన్ లు అభివృద్ధి చేసింది టిడిపి అని లోకేష్ వివరించారు. ఎవరి హయాంలో మైనార్టీలకు న్యాయం జరిగిందో చర్చకు నేను సిద్ధం డిప్యూటీ సీఎం అంజాద్ బాషా గారు సిద్దమా? అని ప్రశ్నించారు. జగన్ పనైపోయింది. ప్రజలు భయం నుండి బయటకి రావాలి అని పిలుపునిచ్చారు. వైసిపి ప్రభుత్వం వచ్చిన తరువాత మైనార్టీలను మోసం చేసింది. ఉన్న అన్ని సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశారని విమర్శించారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఆదరణ పథకం ద్వారా దూదేకుల ముస్లింలకు పనిముట్లు అందజేస్తామని చెప్పారు. ఆఖరికి స్మశానం భూముల్ని కూడా వైసిపి నాయకులు కబ్జా చేస్తున్నారన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దూదేకుల ముస్లీం లు ఎక్కువ ఉండే గ్రామాల్లో ప్రత్యేక ఖబర్ స్తాన్ లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. దూదేకుల ముస్లీం విద్యార్థుల సర్టిఫికెట్ల సమస్యను టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే పరిష్కరిస్తామన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే శాశ్వత కుల ధృవీకరణ పత్రాలు అందజేస్తామని ప్రకటించారు. బిజెపి తో పొత్తులో ఉన్నా టిడిపి ముస్లీంలను ఏనాడూ చిన్న చూపు చూడలేదు. పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు అమలు చేసాం. వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ముస్లీం లను వేధించి చంపేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కర్నూలులో అబ్దుల్ సలాం కుటుంబాన్ని వేధించి చంపేశారు. మిస్బా అనే 10 తరగతి అమ్మాయిని వైసిపి నేత వేధించి చంపేశాడని ఆరోపించారు.

**తాడిపత్రిని అభివృద్ధి చేసిన జేసీ**

తాడిపత్రిని జేసీ కుటుంబం అద్భుతంగా అభివృద్ధి చేసిందని లోకేష్ ప్రశంసించారు. గతంలో తాడిపత్రి వచ్చి మున్సిపల్ కార్యాలయం చూసినప్పుడు నేను ఆశ్చర్యానికి గురయ్యాను. కార్పొరేషన్ కి కూడా అంత అద్భుత భవనం ఉండదన్నారు. జేసీ ప్రభాకర్ రెడ్డి తాడిపత్రికి అనేక పరిశ్రమలు తీసుకొచ్చి ఉద్యోగాలు కల్పించరాని చెప్పారు. కానీ ఇంకా ఏదో వస్తుంది అని ఆశించి పాలిచ్చే ఆవుని వద్దనుకొని తన్నే దున్నపోతుని తెచ్చుకున్నారన్నారు. అప్పుడు అభివృద్ధి లో నంబర్ 1 గా ఉన్న తాడిపత్రి ఇప్పుడు అవినీతి లో నంబర్ 1 గా ఉంది. అప్పుడు తాడిపత్రి ఎలా ఉంది. ఇప్పుడు తాడిపత్రి లో ఏం జరుగుతుంది ఒక్క సారి ప్రజలు ఆలోచించాలని కోరారు. నాపై 20కి పైగా కేసులు ఉన్నాయి. ప్రభాకర్ రెడ్డి గారిపై 70 కేసులు ఉన్నాయి. అయినా ప్రజల తరపున పోరాడుతున్నామని చెప్పారు.

# చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం

**నారా లోకేష్ హామీ**

టిడిపి అధికారంలోకి రాగానే చేనేత ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తామని తెలుగుదేశంపార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారు. యువగళం పాదయాత్రలో భాగంగా మంగళవారం తాడిపత్రి నియోజకవర్గంలో జాతీయ చేనేత ఐక్యవేదిక ప్రతినిధులు లోకేష్ ను కలిసి వారి సమస్యలు విన్నవించారు. వారి సమస్యలపై లోకేష్ సానుకూలంగా స్పందించారు. జగన్మోహనరెడ్డి అధికారంలోకి వచ్చిన నాటినుంచి చేనేత రంగం తీవ్రమైన సంక్షోభంలో వుందని లోకేష్ ఆరోపించారు. కేవలం ధర్మవరంలో నే 55 మంది చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే ఆత్మహత్య లు చేసుకున్న



చేనేత కుటుంబాలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. చేనేతలు 200 యూనిట్ లు, మరమగ్గాల కు 500 యూనిట్ లు విద్యుత్ ను ఉచితంగా అందిస్తామని చెప్పారు. టిడిపి హయాంలో చేనేతలు ముడిసరుకు, రసాయనాలను ధరలు తగ్గించి ఆదుకున్నామని తెలిపారు. చేనేతలు రాజకీయంగా అవకాశాలు కల్పిస్తామని లోకేష్ హామీ ఇచ్చారు.

# సమిష్టిగా కదం తొక్కుతున్న టిడిపి శ్రేణులు

(మొదటిపేజి తరువాయి)
మచిలీపట్నం, గుడివాడ, నూజివీడు నియోజకవర్గాలలో అధికారపార్టీ నాయకులు అప్రమత్తం అయ్యారు. అదే సమయంలో చంద్రబాబు పర్యటనను విజయవంతం చేసేందుకు టిడిపి నాయకులు సమిష్టిగా, పట్టుదలతో కృషి చేస్తున్నారు. అందుకనుగుణంగా క్షేత్రస్థాయిలో సన్నాహాలు మొదలుపెట్టారు.

చంద్రబాబు తాజాగా తలపెట్టిన పర్యటనకు మరో ప్రాముఖ్యత వుంది. వచ్చే నెలలో జరుగనున్న ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలను సన్నాహక కార్యక్రమాన్ని నిమ్మకూరు లో చంద్రబాబు 13వ తేదీన లాంఛనంగా ప్రారంభిస్తారు. అప్పటి నుంచి మే 28 వ తేదీ లోగా ప్రపంచవ్యాప్తంగా వంద కార్యక్రమాలు నిర్వహించాలి అనేది టిడిపి కార్యాచరణ గా వున్నది. ఇప్పటికే టిడిపి శ్రేణుల్లో ఎన్టీఆర్ శతజయంతి వుత్సవాల జోష్ వెల్లివిరుస్తోంది. మునుపెన్నడూ లేనంత పట్టుదల పార్టీ శ్రేణుల్లో కానవస్తున్నది. నాయకులు సైతం సమిష్టిగా పనిచేస్తూ పార్టీ శ్రేణులకు మంచి సందేశాన్ని ఇస్తున్నారు. రానున్న ఎన్నికల వరకు ఈ జోష్‌ను ఇలాగే కొనసాగించేందుకు చంద్రబాబు నిర్విరామ కార్యక్రమాలతో ప్రణాళిక సిద్ధం చేశారు.



గంజాయి నిషేదానికి ప్రతిఒక్కరు నడుంబిగించాలని యువత, విద్యార్థులు గంజాయి వల్ల జరిగే నష్టాలపై అవగాహన పంచుకోవాలని గుంటూరు పశ్చిమ తెలుగుదేశం పార్టీ ఇన్‌ఛార్జ్ కోవెలమూడి రవీంద్ర, అర్బన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు డేగల ప్రభాకర్, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయి కృష్ణ పిలుపునిచ్చారు. మత్తుపదార్థాలకు వ్యతిరేకంగా జిల్లా తెలుగుయువత అధ్యక్షులు రావిపాటి సాయికృష్ణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన పోస్టర్‌లను మంగళవారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నేతలు ఆవిష్కరించారు.




జగన్ రెడ్డిది విషపునీయత, విద్వేషాల వికేంద్రీకరణే లక్ష్యంగా మూడుముక్కలాటతో మన రాష్ట్రానికి రాజధాని ఏదో చెప్పుకోలేని దుస్థితిపై పెద్దపప్పూరులో సోదరుడు జేసీ అస్మిత్ రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బ్యానర్ ఇది. అందరినీ ఆలోచింప జేసేలా ఉంది. రాష్ట్రానికి రాజధాని లేకుండా చేసిన సైకో పోవాలి-సైకిల్ రావాలి..ఇది జన నినాదం.



# టిడిపి హయాంలోనే ముస్లింల అభివృద్ధి















(మొదటిపేజీ తరువాయి)

పాలనలో ఉర్దూ భాషను బాగా ప్రోత్సహించానని చంద్రబాబు అన్నారు. మైనారిటీ వర్గంలో ఉన్న పేదలను ఆదుకునేందుకు 1985లోనే నాడు ఎన్టీఆర్ మైనారిటీ కార్పొరేషన్ తీసుకువచ్చారని గుర్తు చేశారు. ముస్లిం సోదరుల కోసం హైదరాబాద్ లో శాసన సభ ఎదురుగా హజ్ హౌస్ కట్టి సదుపాయిలు కల్పించి, మక్కా యాత్రకు పంపింది తమ ప్రభుత్వమేనని చెప్పారు. హజ్ హౌస్ ఎత్తుపై నాడు సమస్య వస్తే ప్రత్యేక అనుమతులు ఇచ్చి దాన్ని అందుబాటులోకి తెచ్చామమన్నారు. 2014 తరువాత ఎపిలో విజయవాడ, కర్నూల్ లో హజ్ హౌస్ లు కట్టామన్నారు. నవ్యాంధ్రలోనూ ఉర్దూ యూనివర్సిటీ తామేనని స్పష్టం చేశారు. ఇమాంలకు, మౌజాంలకు గౌరవ వేతనం ఇచ్చింది టిడిపి ప్రభుత్వమేననివ్ తెలిపారు. దుల్హన్ అనే పథకం ద్వారా పేద ముస్లిం యువతులకు ఆర్థిక సాయం చేశాం, నాడు 50 వేలు ఇచ్చాం. టీడీపీ అధికారం లోకి వచ్చి ఉంటే నేడు రూ. లక్ష ఆర్థిక సాయం ఇచ్చేవాళ్లమన్నారు. ఈ ప్రభుత్వం దుల్హన్ పథకం పై అనేక ఆంక్షలు పెట్టిందని అంటూ తాము 32 వేల మందికి రూ.163 కోట్ల ఆర్థిక సాయం దుల్హన్ పథకం కింద అందించిన విషయాన్ని గుర్తు చేశారు. 525 మంది ముస్లిం విద్యార్థులను విదేశాలకు పంపి చదివించామని, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా 10 లక్షల మందికి ఆర్థిక సాయం అందేలా చేసి తద్వారా వారికి ఉపాధి కల్పించామన్నారు. వైసీపీ ప్రభుత్వం ఇస్లామిక్ బ్యాంక్ ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చి మాట తప్పిందన్నారు. ఈ ప్రభుత్వ హయాంలో ముస్లిం వర్గంపై దాడులు పెరిగాయని అన్నారు. ముస్లిం లు అంతా రాష్ట్ర భవిష్యత్ కోసం అల్లాను ప్రార్థించాలని కోరుతూ తెలుగు దేశం అధికారంలోకి రావాలి, రాష్ట్రం అభివృద్ధి కావాలన్నారు. రంజాన్ సందర్భంగా ఇఫ్తార్ లో పాల్గొనడం తన అదృష్టం గా భావిస్తున్నానని అన్నారు.

# దమ్ముంటే సీబీఐ విచారణ జరిపించండి

## పేదల ఇళ్లస్థలాల భూసేకరణపై కన్నా డిమాండ్

**ఏం సాధించారని స్టికర్ లు?**

**తెచ్చిన అప్పులు భోంచేసిన వైసీపీ నాయకులు**

**చంద్రబాబు హయాంలో మిగులు విద్యుత్**

**అసమర్థులకు ఇరిగేషన్ శాఖ**



ప్రభుత్వానికి దమ్ముంటే భూసేకరణపై సీబీఐ విచారణ జరిపించాలని మాజీమంత్రి, టిడిపి నాయకుడు కన్నా లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. గుంటూరులో మంగళవారం విలేకరుల సమావేశంలో కన్నా మాట్లా డుతూ ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. పేదల ఇళ్ళ కోసం జరిపిన భూసేకరణ లో పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని కన్నా ఆరోపించారు. ప్రజలను భయపెట్టి ఇళ్లకు స్టికర్ లు అంటిస్తున్నారన్నారు. ఏం సాధించారని స్టికర్ లు అంటిస్తున్నారని ఆయన ప్రశ్నించారు. ప్రభుత్వం తెచ్చిన అప్పులో కేవలం రూ. 2లక్షల కోట్లు సంక్షేమానికి ఖర్చుపెట్టి, మిగిలినదంతా వైసీపీ నాయకులు భోంచేసా రని ఆరోపించారు. చంద్రబాబు పాలనలో మిగులు విద్యుత్ ఉండేదన్నారు. ప్రస్తుతం 5 సార్లు విద్యుత్ చార్జీలు పెంచి సామాన్యులపై పెనుభారం మోపారని విమర్శించారు. నాలుగు సంవత్సరాల జగన్ పాలన రాష్ట్రానికి శాపమని ఆయన పేర్కొన్నారు. జగన్ పాలన చేయకుండా వ్యాపారం చేస్తున్నారని ఆయన దుయ్యబట్టారు. అసమర్థులు అయిన వ్యక్తులను ఇరిగేషన్ శాఖ మంత్రులుగా చేశారని ఆయన విమర్శించారు. నకిలీ విత్తనాలు అమ్మిన వ్యక్తులను ప్రశ్నిస్తే రైతులపై నే కేసులు పెడుతున్నారన్నారు. ఆంధ్రప్రదేశ్ ను గంజాయికి చిరునామాగా మార్చి రాష్ట్రం పరువుతీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇసుక, మద్యం, ఎర్రచందనం వంటి వాటి అక్రమరవాణా ను అరికట్టాలని డిమాండ్ చేస్తున్నారన్నారు.



సంఘసంస్కర్త ,సామాజికతత్వవేత్త భారతదేశంలోనే తొలి బాలిక పాఠశాలను ప్రారంభించిన "సత్యశోధక సమాజ"స్థాపించిన శ్రీ మహాత్మ జ్యోతిరావు పూలే 196 వ జయంతి సందర్భంగా తాడికొండ నియోజకవర్గం ఫిరంగిపురం మండలంలో నియోజకవర్గ ఇన్చార్జ్ తెనాలి శ్రావణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన సామాజిక న్యాయ చైతన్య పాదయాత్ర బహిరంగ సభలో పాల్గొన్న మాజీ మంత్రులు ఆలపాటి రాజేంద్రప్రసాద్, కన్నా లక్ష్మీనారాయణ, ఎమ్మెల్సీ పంచుమర్తి అనూరాధ, దేగల ప్రభాకర్ తదితరులు

# ఘనంగా పూలే జయంతి వేడుకలు

**పూలే ఆశయాల సాధనే లక్ష్యంగా నడిచే ఏకైక పార్టీ టీడీపీ**

**బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా అడుగులు**

**రెండున్నర కోట్లకు పైగా జనాభా ఉన్న బీసీలు బలహీన వర్గాలు ఎలా అవుతారు?**

**బటన్ రెడ్డిని బంగాళాఖాతంలో కలిపినపుడే బీసీల అభ్యున్నతి సాధ్యం**



బడుగు బలహీన వర్గాలను ఆర్థికంగా సమాజికంగా రాజకీయంగా అభివృద్ధి పథంలో నడిపించడమే లక్ష్యంగా పోరాడిన జ్యోతీరావుపూలే ఆశయ సాధనే లక్ష్యంగా తెలుగుదేశం పార్టీ పని చేస్తోందని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కింజరాపు అచ్చెన్నాయుడు పేర్కొన్నారు. ఈ మేరకు తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో బీసీ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించిన జ్యోతీరావు పూలే జయంతి



కార్యక్రమంలో పాల్గొన్నారు. కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకట గురుమూర్తి అధ్యక్షత వహించారు.కింజరాపు అచ్చెన్నాయుడు మాట్లాడుతూ..తెలుగుదేశం పార్టీ ఆవిర్భావం తర్వాతే బడుగు బలహీన వర్గాలుగా పిలవబడే వారికి రాజకీయంగా అవకాశాలు దక్కాయి. గ్రామ సర్పంచుల నుండి చట్ట సభల వరకు అన్నింటా బీసీలకు అవకాశం లభించింది. బీసీలకు 20 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఎన్టీఆర్ నిర్ణయం తీసుకుంటే, దాన్ని చంద్రబాబు 34శాతానికి పెంచారు. జగన్ రెడ్డి వచ్చాక కుట్రపూరితంగా రిజర్వేషన్లను 24శాతానికి కుదించి 17వేల మందికి పదవులు దూరం చేశారని



అచ్చెన్నాయుడు దుయ్యబట్టారు.

పొలిట్‌బ్యూరో సభ్యులు యనమల రామకృష్ణుడు మాట్లాడుతూ, స్వాతంత్ర్యానికి ముందే బడుగు బలహీన వర్గాల గురించి ఆలోచించి, వారి హక్కుల కోసం పోరాటం చేసిన తీరు హర్షణీయం. చదువుకుంటే కలిగే ప్రయోజనాలేంటో, వచ్చే మార్పు ఎలా ఉంటుందో వందేళ్ల క్రితమే గుర్తించి నలుగురిని చదివించేందుక పూలే శ్రమించారు.

తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి బీదా రవిచంద్ర యాదవ్ మాట్లాడుతూ, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం తాపత్రయపడిన వారిలో పూలే తొలి తరం నాయకుడైతే.. తర్వాత అంబేద్కర్, జగ్జీవన్ రాం ఆ తర్వాత కాలంలో ఎన్టీఆర్, చంద్రబాబులే.

ఒంగోలు పార్లమెంట్ అధ్యక్షులు, నూకసాని బాలాజీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం పూలే సేవలు చిరస్మరణీయం. అంబేద్కర్ లాంటి వ్యక్తులే పూలేని గురువుగా అభివర్ణించారంటే పూలే గొప్పతనాన్ని మనం ఎంత చెప్పినా తక్కువే అవుతుంది. వందేళ్ల క్రితమే స్కూల్ పెట్టి మహిళల్ని చదివించారు.

మాజీ మంత్రి, కె.ఎస్.జవహర్ మాట్లాడుతూ, వందేళ్ల తర్వాత కూడా పూలే గురించి మాట్లాడుకోవడం ఆయన చేసిన కృషికి అద్దం పడుతోంది. చదువుతోనే సమాజాభివృద్ధి అని నమ్మి, ఆచరించిన వ్యక్తి పూలే. మృదంగం కళాకారిణి, పద్మశ్రీ దొండమూడి సుమతి, రచయిత డాక్టర్ బెజ్జంకి జగన్నాథాచార్యులు, రంగస్థల నటుడు చిన్ని వెంకటేశ్వర్లు, సీనియర్ పాత్రికేయులు అన్నవరపు బ్రహ్మయ్య, కవి, జీసీ వాది వీరంకి నాగేశ్వరరావు, సేవారంగంలో స్థిరపడిన శ్రీమతి దామెర్ల ప్రశాంతి. జానపదం, చెక్కభజన కళాకారుడు దానబోయిన సాంబయ్య, జానపదం కోలాటం కళాకారుడు దానబోయిన అప్పారావు, వైద్య రంగంలో విశేషమైన సేవలందిస్తున్న డాక్టర్ నిమ్మల శేషయ్య, శిల్పి ఆరాధ్యుల వెంకటరమణను సత్కరించారు. అదే



సమయంలో జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చాక వైసీపీ నేతల చేతుల్లో హత్యకు గురైన తోట చంద్రయ్య, కంచర్ల జల్లయ్య, కోటయ్య, ఖాదర్ బాషా, బైలడుగుల పిచ్చయ్య, తమ్మిశెట్టి నీలకంఠ బాబు కుటుంబ సభ్యులతో మాట్లాడి తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మాజీ మంత్రివర్యులు పీతల సుజాత, ఎమ్మెల్సీ పర్చూరు అశోక్ బాబు, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ మాజీ చైర్మన్ గుంటుపల్లి నాగేశ్వరరావు, సింహాద్రి కనకాచారి, తిరుమల



రాజమండ్రి నారాయణ, గంజాం రాఘవేంద్రరావు, తాడిబోయిన చంద్రశేఖర్ యాదవ్, ఎర్రబోతు రమణ, మరుపిల్ల తిరుమలేష్, రమాదేవి, గుర్రపుశాల రామకృష్ణ, అప్పారావు, జంపన శ్రీను, వేములకొండ శ్రీనివాసరావు, కాకు మల్లికార్జున యాదవ్, ఈశ్వరరావు సహా పలువురు నేతలు పాల్గొన్నారు.



# వివేక హత్య పై ఎంతమందిని ఏమారుస్తారు?

**సునీల్ యాదవ్ చంపితే రూ.కోటి సుపారీ ఇవ్వాల్సిన అవసరమేంటి?- ఎమ్మెల్సీ బీటెక్ రవి**



నాలుక మడతేయడంలో ఒలంపిక్స్‌లో పోటీ పెడితే గోల్డ్ మెడల్స్ అన్నీ జగన్ గ్యాంగ్‌వే అవుతాయని వివేకా హత్య కేసులో జగన్ గ్యాంగ్ నాలుక తిప్పిన విధంగా మరెవరూ తిప్పి ఉండరని ఎమ్మెల్సీ బిటెక్ రవి ఆరోపించారు. గుండె పోటుతో మొదలైన మడత డ్రామా నాలుగేళ్లుగా అనేక అబద్ధాల చుట్టూ తిరుగుతూనే ఉందని. గుండె పోటు అని చెప్పిన గంటల వ్యవధిలోనే టీడీపీ నేతలు హత్య చేశారన్నారు. ఆ తర్వాత నారా సుర రక్త చరిత్ర అంటూ పుస్తకాలేశారు. తర్వాత వివేకా అల్లుడు హత్య చేశాడన్నారు. తర్వాత అక్రమ సంబంధం కారణంగానే హత్య అన్నారు. ఆ తర్వాత ఆస్తి తగాదాలతో హత్య అన్నారు. ఇప్పుడు లైంగిక వేధింపుల వలనే హత్య జరిగిందని కోర్టుకు చెబుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. ప్రతిపక్షంలో ఉండగా సీబీఐ విచారణ జరగాలన్నారు. అధికారంలోకి వచ్చాక అసలు సీబీఐ విచారణే అవసరం లేదని మడత పెట్టారు. కుమార్తె పోరాడి సీబీఐ విచారణ సాధించుకుంటే ఆమెపైనే నిందలేశారు. వివేకాను శారీరకంగా చిత్రహింసలు పెట్టి చంపేసిన రక్త పిశాచాలు ఇప్పుడు అతని వ్యక్తిత్వంపై కూడా నిందలేస్తూ వారి కుటుంబాన్ని మానసికంగా హింసిస్తున్నారు. గూగుల్ టేకౌట్ ద్వారా నిందితుల గుట్టు మొత్తం సీబీఐ అధికారులు బయట పెట్టి అవినాశ్ రెడ్డిని, భాస్కర్ రెడ్డిని విచారించిన గంటల వ్యవధిలో జగన్ రెడ్డి ఢిల్లీ పరిగెత్తి వెళ్లారు. ఇప్పుడు ఏకంగా వివేకా సునీల్ యాదవ్ తల్లిని లైంగికంగా వేధించడం కారణంగానే హత్య చేశారంటూ భాస్కర్ రెడ్డి తరపు లాయర్ కోర్టులో పిటిషన్ వేయడం హాస్యాస్పదంగా ఉందన్నారు. హత్యకు లైంగిక వేధింపులే కారణమైతే, సునీల్ యాదవ్‌కు రూ.కోటి సుపారీ ఇస్తామని, తర్వాత మిగిలిన సొమ్ము ఇస్తామని ఓ పెద్దమనిషి చెప్పినట్లు దస్తగిరి వాగ్మూలం ఎలా ఇచ్చారని.ఆ పెద్దమనిషి ఎవరని ఆయన ప్రశ్నించారు. సొంత బాబాయి కేసును సాధ్యమైనంత త్వరగా పరిష్కరించి చిన్నమ్మకు మనశ్శాంతి కలిగించాల్సింది పోయి, ఇలాంటి ఆరోపణలు, అభాండాలు వేసి ఇంకా కుంగిపోయేలా చేయడం సిగ్గుచేటన్నారు.



తెనాలి పట్టణం నందులపేట ,బెండాచెట్టు బజారులోని ఆయేషా మస్జిద్ వద్ద టీడిపి మైనారిటీ నేత షేక్ నసీం ఫ్రెండ్స్ సర్కిల్ అధ్వర్యంలో నిర్వహించిన ఇఫ్తార్ విందులో పాల్గొని నిరుపేద ముస్లిం మైనార్టీలకు వస్త్ర దానం చేసి అల్లాహ్ ఆశీస్సులు తీసుకున్న మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్

చైతన్యరథం
https://www.telugudesam.org/



రాజధాని లేని రాష్ట్రాన్ని చేసిన రాజకీయ నేతగా, సీఎం జగన్ చరిత్రలో ఉండిపోతాడు. అలుపెరగకుండా అవిశ్రాంతిగా పసుపు సైనికులమంతా ఒక్కటై కష్టపడాలి. చంద్రబాబునాయుడుని ముఖ్యమంత్రిని చేయాలి.
- కూన రవికుమార్, మాజీ ఎమ్మెల్యే

# బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి పూలే : మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి

బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి, మహిళలుకు విద్యా అవకాశాలు కల్పించడంలోఎన్నలేని కృషిచేసిన వ్యక్తి మహాత్మ జ్యోతిరావు పూలే జీవితం మనందరికీ ఆదర్శమని శ్రీకాకుళం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి అన్నారు. మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా 80ఫీట్ రోడ్ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి మాజీ ఎమ్మెల్యే గుండ లక్ష్మీదేవి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. గుండ లక్ష్మీదేవి మాట్లాడుతూ నాటి సమాజంలో మహిళల పాఠశాలకు వెళ్లి చదువుకొని అవకాశాలు లేని సమయంలో తన భార్య సావిత్రిబాయి పూలతో మొట్టమొదట మహిళా పాఠశాలలను ఏర్పాటు చేసి మహిళలను విద్యా వికాశాలను కల్పించిన మహోన్నతమైన వ్యక్తి జ్యోతిరావు పూలే అని కొనియాడారు. అదే స్ఫూర్తితో రాష్ట్రంలో టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యలో అనేక సంస్కరణలు తీసుకువచ్చారని, ఎన్నో యూనివర్సిటీలో నెలకొల్పారని స్పష్టం చేశారు. వెనుకబడిన వర్గాలకు, దళితులకు సంక్షేమ హాస్టలను ఏర్పాటు చేసి ఎందరోకొ చదువుకున్న అవకాశాలను కల్పించారని గుర్తు చేశారు. తిరిగి రాష్టంలో మహాత్మ జ్యోతిరావు పూలే ఆదర్శాలు అమలు కావాలని రాష్టంలో తిరిగి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాదరపు వెంకటేష్,ప్రధాన కార్యదర్శి చిట్టి నాగభూషణం,జిల్లా టీడీపీ అధికార ప్రతినిధి ముద్దాడ కృష్ణమూర్తి నాయుడు,జిల్లా బీసీ అధ్యక్షులు కలగ జగదీష్,జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు బాబు, మీడియా కోఆర్డినేటర్ జామి జీమా



శంకర్,రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి కోరాడ హరిగోపాల్,నగర్ బీసీ అధ్యక్షులు ఉంగటి రమణ,జిల్లా ఐటిడిపి కోఆర్డినేటర్ ప్రధాన విజరం,రాష్ట్ర విశ్వబ్రాహ్మణ అధికారి కమిటీ సభ్యులు పట్నాల పార్వతీశం,మాజీ కౌన్సిలర్ గంగు నాగేశ్వరావు,రాష్ట్ర తెలుకుల సాధికారిక కమిటీ సభ్యులు వెంకటరామరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి కోలా శ్రీనివాస్ దేవ్,నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు సిరిపురం హరి,డివిజన్ ఇంచార్జి కవ్వడా సుశీల, నియోజకవర్గం బీసీ ఉపాధ్యక్షులు ముద్దాడ రామకృష్ణ,లీగల్ సెల్ పాలిశెట్టి మల్లిబాబు, అద్వకేట్ పేరూరి నాగేశ్వరావు,ఆర్యవైశ్య శ్రీను,శ్రీను పాల్గొన్నారు.

## జ్యోతిరావ్ పూలేకి ఘన నివాళి : కోరాడ రాజబాబు

భిమిలి తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జ్యోతిరావు పూలే జయంతిని పరిష్కరించుకొని వారి చిత్రపటానికి భిమిలి నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కోరాడ రాజబాబు పూలమాలవేసి నివాళు లర్పించారు. వారితోపాటు మూడవ వార్డు కార్పొరేటర్ గంట అప్పలకొండ రాష్ట్ర కార్యదర్శి గంట నూకరాజు, రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు గొల్లంగి ఆనందబాబు, లోడగల కృష్ణ రాష్ట్ర వాణిజ్య విభాగ ఉపాధ్యక్షులు కసిరెడ్డి దామోదర్ రావు, రాష్ట్ర టి ఎన్ టి యు సి జనరల్ సెక్రటరీ నాగోతి శివాజీ, విశాఖ పార్లమెంటు ఉపాధ్యక్షులు బోయి



వెంకటరమణ, ఆర్గనైజింగ్ సెక్రటరీ పిట్ట సురేష్ సెక్రెటరీ సోడిపిల్లి నారాయణరావు, పార్లమెంట్ యువత ఆర్గనైజింగ్ సెక్రటరీ లోడగల జానకిరామ్, నియోజకవర్గం ఎస్సీ సెల్ అధ్యక్షులు పతివాడ రాంబాబు, తదితర ముఖ్య నేతలు పాల్గొనడం జరిగింది.

## శివాలయం వీధిలో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమం : మాజీ ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి



శృంగవరపుకోట మండలం, శృంగవరపుకోట శివాలయం వీధిలో శృంగవరపుకోట పట్టణ టిడిపి నాయకులు ఆధ్వర్యంలో ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమానికి మాజీ శాసనసభ్యురాలు, శృంగవరపుకోట నియోజకవర్గం ఇన్చార్జి శ్రీమతి కోళ్ల లలిత కుమారి పాల్గొన్నారు. అనంతరం శృంగవరపుకోట మండలం, శృంగవరపుకోట గ్రామం శివాలయం వీధిలో "ఇదేమి ఖర్మ మన రాష్టానికి" కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమంను నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సంక్షేమం పేరు చెప్పి ప్రభుత్వం ప్రజలను దోచుకొని, రాష్ట్రాన్ని అప్పులు తెచ్చుకుంటారనీ అన్నారు. పెరిగిన నిత్యవసర వస్తువులు ధరలు, విద్యుత్ చార్జీలు, ఆర్టీసీ మోతలతో సామాన్య పేద, మధ్యతరగతి కుటుంబాల కు చెందిన ప్రజలకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదనను వ్యక్తం చేశారు. "ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా ఇంటింటా ప్రచారం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువత, మహిళలు, తదితరలు పాల్గొన్నారు.

## ఆదర్శనీయుడు జ్యోతిరావ్‌పూలే : పల్లా శ్రీనివాసరావు



ఆదర్శనీయుడు జ్యోతిరావు పూలే అని పల్లా శ్రీనివాసరావు అన్నారు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి జిల్లా అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు పూలమాలవేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా పల్లా మాట్లాడుతూ ఆయన వెనుకబడిన కులంలో పుట్టినప్పటికీ ఎక్కడ కూడా వెనకడుగు వేయకుండా బీసీల అభ్యున్నతికి కృషి చేశారని నేటి రోజుల్లోనే స్త్రీని కూడా సమానత్వం చూడాలని ఒక మంచి దృక్పథంతో స్త్రీల అభ్యున్నతికి కూడా కృషి చేశారని అటువంటి మహనీయుడిని ప్రతి ఒక్కరు ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు స్వర్గీయ ఎన్టీ రామారావు కూడా స్త్రీలకు సమాన హక్కు కల్పించారనే విషయం కూడా ఈ సందర్భంగా గుర్తు చేసుకోవాలని అన్నారు. నాటి నాయకుల స్ఫూర్తిని తీసుకొని నేడు జాతీయ అధ్యక్షులు చంద్రబాబు నాయుడు కూడా కూడా ఆ అడుగు జాడలలోనే పనిచేస్తున్నారని చెప్పారు. కార్యక్రమంలో బి సి సెల్ పార్లమెంటరి అధ్యక్షులు తమ్మిన విజయ్ కుమార్ ,విల్లూరి చక్రవర్తి, అప్పలనారాయణ,బి త్రినాధ రావు కేదార్ లక్ష్మి, ఈతలపాక సుజాత, గనగళ ఊరుకుటి డేవిడ్,అనసూయ మధు,బొట్ట పరదేశి యాదవ్, బాడుగు కుమార్,గుర్రం నూకరాజు ,సీఎం రమణ, దోక అప్పలనారాయణ, భరత్,కేసు బోయిన రామకృష్ణ, గండి మోహన్ గండి విజయ, పీల వెంకటలక్ష్మి భారతి తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మ జ్యోతిరావుపూలే 196వ జయంతి వేడుకలు



మహాత్మ జ్యోతిరావుపూలే 196వ జయంతి వేడుకల్లో భాగంగా మాజీ శాసన సభ్యులు, ఇంచార్జ్ బగ్గు రమణమూర్తి ఆధ్వర్యంలో నరసన్నపేట పార్టీ కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించడం జరిగింది. ముందుగా పూలే చిత్రపటానికి పూలమాలు వేశి నివాళులు అర్పించి పూలే బడుగు బలహీన వర్గాల వారికీ, మహిళలుకు , చేశిన కృషిని, ఆశయాలను నాయకులు, కార్యకర్తలుతో కలిసి గుర్తుచేసూకోవడం జరిగింది..ఈకార్యక్రమంలో నియోజకవర్గ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి హయాంలో నిర్మించిన గిరిజన సంక్షేమ కళాశాల : కోళ్ల లలిత కుమారి



టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు చేపట్టిన సెల్ఫీ ఛాలెంజ్ లో భాగంగా శృంగవరపుకోట నియోజకవర్గంలోని గిరిజన విద్యార్థులు పడుతున్న కష్టాలు తెలుసుకొని కోళ్ల లలితకుమారి శాసన సభ్యులుగా ఉన్న 2014 నుండి 2019 సమయంలో శృంగవర పుకోట మండల కేంద్రంలో ప్రభుత్వ గిరిజన సంక్షేమ కళాశాల వసతి గృహ సముదాయం సుమారు రూ. 150 లక్షల వ్యయంతో టిడిపి ప్రభుత్వం హయాంలో నిర్మించడం జరిగింది.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి
crnews.tdp@gmail.com

చైతన్యరథం
https://www.telugudesam.org/



భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం, పేద, అణగారిన, అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడిన వ్యక్తి పూలే. కుల వివక్షకు వ్యతిరేకంగా ఎన్నో పోరాటాలు చేసిన మహోన్నతుడు.

- గొల్లపల్లి సూర్యారావు, మాజీమంత్రి

## సామాజిక అభ్యుదయవాది జ్యోతిరావ్ పూలే : మాజీ డిప్యూటి చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం



కొత్తపేట బీసీ సామాజిక అభ్యుదయం కోసం పాటుపడిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే అని శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం అన్నారు. జ్యోతిరావు పూలే 196వ జయంతి పురస్కరించుకుని స్థానిక ఆర్ఎస్ బిసి కన్వెన్షన్ ప్రాంగణంలో ఉన్న జ్యోతిరావు పూలే విగ్రహానికి శాసనమండలి మాజీ డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం పూలమాలవేసి నివాళులర్పించారు. కొత్తపేట మండల శెట్టిబలిజ సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో రెడ్డి సుబ్రమణ్యం మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆయన ఎంతో శ్రమించారని నేటి యువత జ్యోతిరావు పూలే ఆశయాలను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని సుబ్రమణ్యం అన్నారు. అందరూ విద్యను అభ్యసించాలని విద్యను అభ్యసిస్తే విజ్ఞానవంతులు అవుతారని విద్య లేకపోతే నైతికత నశిస్తుంది నైతికత నశిస్తే ఐక్యమత్యం లోపిస్తుంది ఐక్యమత్యం లోపిస్తే సంఘంలో అనగదొక్కపడతారని ఆయన అన్నారు. విద్య యొక్క ఆవశ్యకతను గుర్తించి ప్రతి ఒక్కరూ విద్యను అభ్యసించాలని ఆయన ఉపదేశించే వారు. అందుకు అనుగుణంగా ఆచరణాత్మక కార్యక్రమాలను రూపొందించేవారు. మహిళలు కూడా విద్యను అభ్యసించాలని జ్యోతిరావు పూలే సతీమణి మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయు రాలుగా తీర్చిదిద్ది అందరికీ విద్య చెప్పించారు. ఆ మహనీయులు చేసిన సేవలను స్మరించుకు ని కొత్తపేట నియోజకవర్గంలో పలుచోట్ల ఆయన విగ్రహాలను స్థాపించడం జరిగిందని సుబ్రహ్మణ్యం అన్నారు. విగ్రహాలకు పూలమాలవేసి జయంతి వర్ధంతి కార్యక్రమాలను జరిపించడంతోపాటు ఆయన ఆశయాలను ఆదర్శాలను ముందుకు తీసుకెళ్లాలని రెడ్డి సుబ్రహ్మణ్యం కోరారు.

## సాంఘిక సంస్కరణలకు నాంది పలికిన మహనీయుడు పూలే : జ్యోతుల నెహ్రూ



కాకినాడ జిల్లా, జగ్గంపేట మండలం ఇర్రిపాకలో నాల్గవ రోజు మీ భవిష్యత్తు మా బాధ్యత ఇంటింటికి జ్యోతుల నెహ్రూ కార్యక్రమంలో మహాత్మాజ్యోతిరావు పూలే జయంతి వేడుకలను తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్ర మానికి రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ ముఖ్యఅతిథిగా హాజరై మహనీయుడు జ్యోతిరావు పూలే గారికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావ్ పూలే మహరాష్ట్రలోని పూణేలో, 1873 సెప్టెంబరు 24లో స్థాపించి న సాంఘిక సంస్కరణ సమాజము అణగారిన వర్గాల వారికి, శూద్రులకు, దళితులకు, ముఖ్యంగా మహిళలకు విద్య సాంఘిక హక్కులు, రాజకీయ చైతన్యం కలిగించడమే ఈ సమాజము యొక్క ముఖ్య ఉద్దేశం. జ్యోతీరావు పూలే సతీమణి సావిత్రి బాయి పూలే మహిళా సమాజ విభాగానికి నాయకత్వం వహించేవారని అన్నారు. జ్యోతిరావుపూలే జీవితం ఈ దేశ ప్రజలకు ఆదర్శం అని అన్నారు. వైసిపి రాక్షస పరిపాలన లో అన్ని రేట్లు విపరీతంగా పెంచి సామాన్య ప్రజలపై ఆర్థిక భారం వేసారని రేపు రాబోయే తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో అందరికీ అందుబాటులోకి ధరలు వస్తాయని అందరికీ సంక్షేమాన్ని అభివృద్ధిని అందిస్తామని ప్రతి ఇంటికి జ్యోతుల నెహ్రూ వెళ్లి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, క్లస్టర్ ఇన్చార్జి బస్వా చినబాబు, గ్రామ టిడిపి అధ్యక్షులు జ్యోతుల నాగబాబు పంతం సత్యనారాయణ, కోనేటి వెంకటేశ్వరరావు, జ్యోతుల వీరభద్రరావు, మాజీ సర్పంచ్‌కు ఒడ్రపు సూర్యారావు తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ ఒప్పందాలే కాదు స్మార్ట్ మీటర్లు కూడా కుంభకోణమే : బండారు



ముఖ్యమంత్రి జగన్ విద్యుత్ ఒప్పందాలే కాదు స్మార్ట్ మీటర్ల కూడా పెద్ద కుంభకోణమని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు బండారు సత్యానందరావు అన్నారు. ఆత్రేయపురం మండలం వద్దిపర్రు గ్రామంలో జరిగిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి,రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో వ్యవసాయ విద్యుత్ కనెక్షన్లకు స్మార్ట్ మీటర్లు పెట్టాలని 2020లో జగన్ రెడ్డి ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని అన్నారు.దాని ప్రకారం మీటర్ల కొనుగోళ్లు, అనుబంధ పరికరాల సరఫరా, నిర్వహణకు రూ.6,480 కోట్లతో స్మార్ట్ మీటర్లు ఏర్పాటు చేయాలన్న టెండర్ల ప్రకటనపై విమర్శలు రావడంతో దాన్ని రద్దు చేశారని తెలిపారు.స్మార్ట్ మీటర్ల పనులను మూడు భాగాలుగా విభజించారని, మూడు టెండర్ల విలువ రూ. 5,600 కోట్లు. విమర్శలు రావడం వల్ల రూ.900 కోట్లకు తగ్గించారని తెలిపారు. మూడు డిస్కంల పరిధిలో 17.59 లక్షల స్మార్ట్ మీటర్ల అనుబంధ పరికరాల కొనుగోలుకు రూ.2,163.11 కోట్లతో 2022 డిసెంబర్ 22న తిరిగి టెండర్ ఇచ్చారని అన్నారు.ఒక్కొక్క మీటరుకు అవసరమైన అనుబంధ పరికరాల కోసం రూ.12,100 చొప్పున ఖర్చు చేయాలని డిస్కంలు నిర్ణయించాయని,స్మార్ట్ మీటర్ల టెండర్ అంచనాలు ఇతర రాష్ట్రాలతో పోలిస్తే ఏపీలో రెండు, మూడు రెట్లు ఎక్కువగా ఉన్నాయని తెలిపారు.ఇదంతా పెద్ద కుంభకోణం అని సత్యానందరావు ఆరోపించారు.

## 14న నూజివీడులో 'ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమానికి విచ్చేయనున్న చంద్రబాబు



ఏలూరు జిల్లా,నూజివీడు నియోజకవర్గంలో 14వ తేదీన జరగనున్న "ఇదేం కర్మ మన రాష్ట్రానికి" కార్యక్రమంలో భాగంగా అధినేత నారా చంద్రబాబు నాయుడు విచ్చేయుచున్న సందర్భంగా నూజివీడు నియోజకవర్గానికి విచ్చేసి అధినేత మాట్లాడే సభ ప్రాంగణాన్ని జోన్ -2,తూర్పుగోదావరి ,పశ్చిమ గోదావరి జిల్లాల ఇన్చార్జి , రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మాజీ మంత్రి ప్రత్తిపాటి పుల్లారావు పరిశీలించి తగు సూచనలు తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ నియోజకవర్గంలో నాయకులంతా కలసి మన అధినేత శ్రీ నారా చంద్రబాబునాయుడు విచ్చేయు చున్న కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని, నియోజకవర్గ ఇన్చార్జి తో కలిసి అందరూ నడవా లని మీడియా సమావేశంలో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరు జిల్లా అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు, మాజీ ఎంపీ మాగంటి బాబు, నూజివీడు నియోజకవర్గ ఇన్చార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు, ఎమ్మెల్సీ మంతెన సత్యనారాయణ రాజు, చింతలపూడి నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు ఘట్టా మురళి, గౌతమ్, పర్వతనేని గంగాధర్, పలువురు నాయకులు విచ్చేశారు.

## జ్యోతిరావ్‌పూలే విగ్రహానికి ఘన నివాళి : గొల్లపల్లి



మామిడికుదురులో మహాత్మా జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను అప్పనపల్లి లో మొల్లేటి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అప్పనపల్లి లో జ్యోతిరావు పూలే విగ్రహానికి మాజీమంత్రి గొల్లపల్లి సూర్యారావు, మాజీ జడ్పీ చైర్మన్ నామన రాంబాబు, టిడిపి నాయకులు పూలమాలలు వేసి మహానీయు డు జ్యోతిరావు పూలకి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా గొల్లపల్లి సూర్యారావు మాట్లాడుతూ మహాత్మా జ్యోతిరావ్ పూలే మహారాష్ట్రలోని పూణేలో, 1873 సెప్టెంబరు 24లో స్థాపించిన సాంఘిక సంస్కరణ సమాజము అణగారిన వర్గాల వారికి, శూద్రులకు, దళితులకు, ముఖ్యంగా మహిళలకు విద్య, సాంఘిక హక్కులు, రాజకీయ చైతన్యం కలిగించడమే ఈ సమాజము యొక్క ముఖ్య ఉద్దేశ్యమని ఆయన అన్నారు.



అమలాపురం నియో జకవర్గంలోని ఉప్పల గుప్తం మండలంలో జరిగిన జ్యోతిరావు పూలే జయంతి వేడుకలో పాల్గొన్నా అమలాపురం నియోజకవర్గం ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహ కార్యదర్శి మెట్ల రమణబాబు,ఎస్సి సెల్ నాయకులు పాలామూరి ధర్మాపాల్, మాజీ జడ్పీటీసీ దేశంశెట్టి లక్ష్మి నారాయణ తదితరులు పాల్గొన్నారు.



విశాఖపట్నం పశ్చిమ నియోజకవర్గం పరిధిలోగల 59వ వార్డు హనుమాన్ నగర్ లో ఇదేం ఖర్మ కార్యక్రమంలో భాగంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

అమరావతి

చైతన్యరథం

https://www.telugudesam.org/



కుల, లింగ వివక్షతకు తావు లేకుండా అన్ని వర్గాలకు విద్య అందాలని, విద్య ద్వారానే బలహీన వర్గాలు సామాజికంగా ఆర్థికంగా అభివృద్ధి చెందుతాయని పూలే భావించారు. అంటరానితనం, బాల్య వివాహాలకు వ్యతిరేకంగా పోరాడిన గొప్ప వ్యక్తి పూలే.

- దేవినేని ఉమ, మాజీ మంత్రి

# సామాజిక విప్లవ కారుడు 'మహాత్మ జ్యోతిరావు పూలే' కి ఘన నివాళులు



అణగారిన వర్గాల కోసం జీవితాన్ని ధారబోసిన మహనీయుడు జ్యోతిరావు పూలే - దేవినేని ఉమా

బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం కృషి చేసిన సామాజిక దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి దేవినేని ఉమామహేశ్వర రావు అన్నారు. మంగళవారం నాడు పూలే జయంతి వేడుకలను కొండపల్లి మున్సిపాలిటీలో ఘనంగా నిర్వహించారు. శాంతినగర్ వద్ద పూలే విగ్రహానికి పుష్పాంజలి ఘటిం చారు. సందర్భంగా మాట్లాడుతూ.. సమాజంలో అణగారిన వర్గాల అభ్యున్నతి, వారి విద్యాభివృద్ధి కోసం కృషి చేసిన గొప్ప సంఘ సంస్కర్త, మానవతావాది అంటూ పూలే సేవలను గుర్తు చేసుకున్నారు.



### విజయవాడ లోక్‌సభ సభ్యుని కార్యాలయం కేశినేని భవన్‌లో..

బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం అవిశ్రాంత కృషి చేసిన సామాజిక విప్లవ కారుడు మహాత్మా జ్యోతిరావు పూలేకి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లాకా వెంగళరావు యాదవ్, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు యలగాల నూకానమ్మ, మాజీ డిప్యూటీ మేయర్ గోగుల రమణ,ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షుడు కాకు మల్లికార్జున్ యాదవ్,మైలవరం మాజీ ఎ.ఎం.సి చైర్మన్ ఉయ్యూరు.నరసింహారావు, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వాసం మునయ్య, రాష్ట్ర మైనార్టీ నాయకులు బేగ్, యెదుపాటి రామయ్య , రాష్ట్ర మైనారిటీ సెల్ ఉపాధ్యక్షులు షేక్ అమానుల్లా, ఎన్టీఆర్ జిల్లా ఉపాధ్యక్షులు లింగమనేని శివరామ ప్రసాద్, దాసరి ప్రభు,ఎన్టీఆర్ జిల్లా వాణిజ్య విభాగం అధ్యక్షుడు సోలంకి రాజు, ఎన్టీఆర్ జిల్లా కార్యాలయ కార్యదర్శి సారపల్లి రాధాకృష్ణ, పశ్చిమ నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షుడు నమ్మిన భాను ప్రకాష్, ఎన్టీఆర్ జిల్లా అధికార ప్రతినిధి బేవర సాయి సుధాకర్, పశ్చిమ మహిళా అధ్యక్షురాలు సుఖాసి సరిత, పలు డివిజన్ల అధ్యక్ష కార్యదర్శులు, అనుబంధ సంఘాల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గుంటూరు జిల్లా పార్టీ కార్యాలయంలో..



మహాత్మా జ్యోతిరావు పూలె జయంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గుంటూరు పశ్చిమ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర, నగర పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్, జిల్లా బీసీ విభాగం అధ్యక్షులు వేములకొండ శ్రీనివాస్ హాజరై జ్యోతిరావు పూలె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గుంటూరు పశ్చిమ ఇంచార్జి కోవెలమూడి రవీంద్ర మాట్లాడుతూ ప్రముఖ సంఘ సంస్కర్త... కుల నిబంధనలకు వ్యతిరేకంగా ఉద్యమానికి నాయకత్వం వహించి రైతులు మరియు ఇతర తక్కువ కులాల ప్రజల హక్కుల కోసం పోరాడిన మహానుభావుడు మహాత్మా జ్యోతిబా పూలే అని అన్నారు. నగర పార్టీ అధ్యక్షుడు డేగల ప్రభాకర్ మాట్లాడుతూ మన దేశంలో సాంస్కృతిక, సామాజిక సమానత్వ విప్లవానికి నాంది పలికిన తొలి దార్శనికుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని అన్నారు.
జిల్లా బిసి విభాగం అధ్యక్షుడు వేములకొండ శ్రీనివాస్ మాట్లాడుతూ పూలే భారతీయ సామాజిక కార్యకర్త, అపరమేధావి... కుల వ్యతిరేక సామాజిక సంస్కర్త, బడుగు, బలహీన వర్గాల ప్రజలలో ఆత్మస్థైర్యం కల్పించిన ధీరుడని అన్నారు. ఈ కార్యక్రమంలో దామచర్ల శ్రీనివాసరావు, మల్లె విజయ, దేవేళ్ళ మల్లిఖార్జునరావు, బత్తిన శంకర్, గట్టి శ్రీనివాస్, వంగర ఏడుకొండలు, మారసు మురళి, నాయుడు ఓంకార్, రావిపాటి సాయికృష్ణ, మల్లెల ఈశ్వరరావు, ముత్తినేని రాజేష్, ఘంటసాల సోమశేఖర్, రాచకొండ లక్ష్మయ్య, షేక్ ఫిరోజ్, కసుకుర్తి హనుమంతరావు, లామ్ నవమి, కుంచకర్ల ధర్మతేజ, కొల్లి అనీల్ కుమార్, కొండెపి శేఖర్, పంచుమర్తి శేషు, పుల్లా సుందరంబాబు తదితరులు పాల్గొన్నారు.

### అచ్చంపేట మండలంలో..



పెదకూరపాడు నియోజకవర్గ ఇన్చార్జి మాజీ శాసనసభ్యులు డాక్టర్ కొమ్మాలపాటి శ్రీధర్ పిలుపు మేరకు అచ్చంపేట మండల తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ప్రపంచ మేధావి గొప్ప సంఘసంస్కర్త సామాజిక అసమానతలను, దురాలోచనను దూరం చేయాలంటే విద్య ఏకైక మార్గం అని నమ్మి ఆచరించి చూపిన గొప్ప సంస్కర్త మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా నందిగం ఆశీర్వాదం వహించినారు. ముందుగా మహాత్మ జ్యోతిరావు పూలే గారికి జ్యోతి ప్రజ్వలన రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు నల్ల మేకల వెంకటేశ్వర్లు పల్నాడు జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు రేపూడి థామస్ నియోజకవర్గ బీసీ సెల్ నాయకులు తరువాయి పాటి ఆంజనేయులు జ్యోతి ప్రజ్వల చేసినారు. ఆయన చిత్రపటానికి ఎస్సీ సెల్ నియోజకవర్గ కార్యనిర్వ కార్యదర్శి ఏసుపోగు నాగయ్య మైనార్టీ నాయకులు పట్టాను గాలి షా అన్నవరపు నాగేశ్వరరావు బోదెల సాంబిరెడ్డి మొక్కపాటి వెంకటేశ్వరరావు చిమట శ్రీనివాసరావు పూలమాల వేసి నివాళులర్పించినారు.

### విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో..



బుద్ధ వెంకన్న గారి తెలుగుదేశం పార్టీ కార్యాలయం వద్ద సామాజిక తత్వవేత్త, ఉద్యమకారుడు, సంఘ సేవకుడు జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఉత్తరాంధ్ర జిల్లాల ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, మైనార్టీ బీసీ నాయకులు మాజీ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ నాగుల్ మీరా నివాళులర్పించారు.



### ఎన్టీఆర్ జిల్లా పార్టీ కార్యాలయంలో

మహాత్మ జ్యోతిరావు పూలే 196 వ జయంతి కార్యక్రమం ఎన్టీఆర్ జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు కాకు మల్లికార్జున యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.
ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్,, రాష్ట్ర పార్టీ కార్యదర్శి సింహాద్రి కనకా చారి, ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ ప్రధాన కార్యదర్శి వాసం మునియ్య ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.
ముందుగా పూలే గారి విగ్రహానికి లుక్కా సాయిరాం ప్రసాద్ గౌడ్, సింహాద్రి కనకాచారి,వాసం మునియ్య,కాకు మల్లికార్జున యాదవు పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. అన్నవరపు బ్రహ్మయ్య , పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం నుండి కీర్తి పురస్కార్ అవార్డు గ్రహీత, మరక పద్మావతి .. ప్రభుత్వ ఉన్నత పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయినిలకు దుశ్శాలువా కప్పి, పుష్పగుచ్ఛమిచ్చి సన్మానించారు.

### నరసరావుపేట నియోజకవర్గంలో..



నరసరావుపేట తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుడుకి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తిరుమల కొండ నరసింహారావు నరసరావుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు, దమ్మాటి మల్లిఖార్జున, నరసరావుపేట నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ ప్రధాన కార్యదర్శి, మడకా ప్రసాద్ , కొలిపాక చంద్రశేఖర్ నరసరావుపేట పట్టణ తెలుగుదేశం పార్టీ బీసీ సెల్ అధ్యక్షులు, కోర్నెపాటి సంజీవరావు, తురక వీరాంజనేయులు మాజీ కౌన్సిలర్, తిరుమల కొండ గురువయ్య తదితరులు పాల్గొన్నారు.

### సత్తెనపల్లి నియోజకవర్గంలోని తాలూకా సెంటర్లో



బీసీలు అన్ని రంగాల్లో ముందుండాలని కలలు కన్నా జ్యోతిరావు పూలే ఆశయాలను ప్రతి ఒక్కరు కొనసాగించాలని సత్తెనపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ నాయకులు యువ నేత డాక్టర్ కోడెల శివరాం తెలిపారు..

దక్షిణ కోస్తా

చైతన్యరథం

https://www.telugudesam.org/

వైసీపీ పాలనలో బీసీల పై దాడులు నిత్యకృత్యమయ్యాయి. టీడీపీలో ఉన్న బీసీ నాయకులుపై అక్రమ కేసులు పెట్టి వేధిస్తున్నారు. టీడీపీలోని నాయకులపై కుట్రలు పన్ని హింసాకాండకు తెరతీస్తున్న ప్రభుత్వం.

– వేగుళ్ళ జోగేశ్వరరావు,ఎమ్మెల్యే



## సమాజం కోసం నిస్వార్ధంగా పని చేసిన మహనీయుడు జ్యోతిరావ్ పూలే : అబ్దుల్ అజీజ్



మహాత్ములందరూ వారి కుటుంబంతో పాటు సమాజం కోసం నిస్వార్ధంగా పనిచేశారు కాబట్టే మహాత్ములయ్యారని, మహాత్మజ్యోతి రావు పూలే జయంతిని పురస్కరించుకొని నెల్లూరు పార్లమెంట్ టీడీపి అధ్యక్షులు నెల్లూరు రూరల్ నియోజకవర్గం ఇన్చార్జ్ అబ్దుల్ అజీజ్ నగరంలోని జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మీడియా తో మాట్లాడుతూ మహాత్మా అన్న బిరుదు జ్యోతిరావు పూలేకి 125 సంవత్స రాలు ముందే ఇచ్చారని తెలి పారు. మనం మన భార్య, బిడ్డలు కుటుంబం, ఆస్తులు అంతవరకే ఆలోచనలను పరిమితం చేసుకు న్నామని, వీరి జీవితాల నుంచి అనేకం నేర్చుకోవచ్చని. ప్రపంచం అల్లకల్లోలం కావడానికి, ఆత్మీయత లేకుండా పోవడానికి కారణం కుల వివక్షతేనని. కులం అనేది ఒక వైరస్ లాంటిదని అన్నారు. మనుషులందరూ ఒకటేనని అందరికీ సమాజంలో సమానమైన గౌరవం దక్కాలని, ఆడ బిడ్డలకు మగ బిడ్డలకు తేడా ఉండకూడదని, వారేమి అబలలు కాదని, వారు కూడా మగవారితో పాటు సమాజంలో ముందుకు రావాలని పేర్కొన్నారు. రాజకీయ నాయకుల దృష్టి సంపాదన పై మాత్రమే ఉందని, రాజకీయ నాయకులు పదవుల కోసం కాకుండా సామాజిక హితం కోసం, సమాజ మార్పు కోసం పనిచేయాలని, ఇలాంటి ప్రాథమిక అంశాలను మర్చిపోతే ఎవరు ఎవర్ని రక్షించలేరని అన్నారు.

## పెంచిన విద్యుత్ చార్జీలు తగ్గించాలి : పోలంరెడ్డి దినేష్‌రెడ్డి



కొడవలూరు మండలం గండవరం విద్యుత్ స్టేషన్ పరిధిలో జరిగిన పెరిగిన విద్యుత్ చార్జీలు తగ్గించాలనే నిరసన కార్యక్రమంలో కోవూరు నియోజకవర్గ ఇంచార్జి పోలంరెడ్డి దినేష్ రెడ్డి పాల్గొన్నారు. జగన్ ముఖ్యమంత్రి అయ్యాక ఇప్పటికీ 8 సార్లు విద్యుత్ ఛార్జీలు పెంచి సాధారణ ప్రజల ఆర్థిక భారం పెంచా రని మాట తప్పని జగన్ ఇప్పటికీ 8 సార్లు ఒక్క విద్యుత్ విషయంలోనే మాట మార్చారని ఎద్దేవా చేసారు. కరెంట్ చార్జీలు పెరగడం వలన సంక్షేమ పథకాల కూడా పేదలకు లబ్దిదారులకు దూరం చెయ్యొచ్చు అనే కుట్ర తో కూడా పెంచారని తెలిపారు. మోటార్లకు. స్మార్ట్ మీటర్ల పెట్టడం రైతుల పాలిట శాపంగా మారిందని ఎటువంటి పరిస్తితుల్లో మీటర్లు ఏర్పాటు ఆపాలి అని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా పెరిగిన కరెంట్ చార్జీలు తగ్గించని పక్షంలో చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఉద్యమ కార్యాచర ణ చేస్తామని తెలిపారు. ఆధునిక యుగంలో కుల నిర్మూలన ఉద్యమాలకు బీజం పోసిన సామాజిక విప్లవ యోధుడు, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అనే సామాజిక భావనను పెంపొందించిన దార్శనికుడు, మహాత్మ జ్యోతి రావ్ పూలే అని కనిగిరి నియోజకవర్గ టీడీపి ఇంచార్జ్ ఉగ్ర అన్నారు. పూలే జయంతి సందర్భంగా వారికి ఇవే నా ఘనమైన నివాళులన్నారు. పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు



స్వర్గీయ మహాత్మా జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు ఆదేశానుసారం కావలి పట్టణ ట్రంక్ రోడ్ లోని ఆర్టీసీ బస్టాండ్ ఎదు రుగా ఉన్న విగ్రహం వద్ద భారీ సంఖ్యలో పాల్గొన్న తెలుగుదేశం పార్టీ శ్రేణులతో జయం తి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి అమర్ రహే జ్యోతిరావు పూలే అనే నినాదాలు చేశారు. తదుపరి వక్తలు మాట్లాడుతూ జ్యోతిరావు పూలే అని పిలవబడే జ్యోతిరావు గోవిందరావు పులే 1827 సంవత్సరం ఏప్రిల్ 11వ తేదీన మహారాష్ట్రలోని సతారా జిల్లాలో జన్మించారు. చిన్న వయస్సు నుంచే జ్యోతిరావు పూలేకు పుస్తక పఠనం అంటే ఆసక్తి ఎక్కువ. పూలే బాల్యంలోనే మానవ హక్కుల ప్రాథమిక సూత్రాలపై జ్ఞానాన్ని సంపాదించారు. పూలే ఆ కాలంలో వితంతు పునర్వివాహాల గురించి ప్రజల్లో ఎంతో చైతన్యం తీసుకొచ్చారని ఆయన అన్నారు.

## కుల నిర్మూలన ఉద్యమాలకు బీజం పోసిన యోధుడు పూలే



ఆధునిక యుగంలో కుల నిర్మూలన ఉద్యమాలకు బీజం పోసిన సామాజిక విప్లవ యోధుడు, ఇల్లాలి చదువు ఇంటికి వెలుగు అనే సామాజిక భావనను పెంపొ ందించిన దార్శనికుడు, మహాత్మ జ్యోతిరావ్ పూలే అని కనిగిరి నియోజకవర్గ తెలుగుదేశం ఇంచార్జ్ ఉగ్ర అన్నారు. పూలే జయంతి సందర్భంగా వారికి ఇవే నా ఘనమైన నివాళుల అని అన్నారు. పూలే విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు . ఈ కార్యక్రమం లో కనిగిరి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు తమ్మనేని శ్రీనివాసులురెడ్డి,బీసీ సెల్ అధ్యక్షులు చింతలపూడి తిరుపాలు , తెలుగు యువత అధ్యక్షులు ఫిరోజ్ కనిగిరి పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షులు బాల బాబు,వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యదర్శి చిరంజీవి,మైనార్టీ పట్టణ అధ్యక్షులు అహ్మద్, పట్టణ టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.



కొండేపి నియోజకవర్గ టంగుటూరు మండల కేంద్రంలో విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద ఈ రోజు విద్యుత్ చార్జీల పెంపుపై నిరసన కార్యక్రమం చేపట్టిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు

## మహిళాసాధికారతకు పూలే కృషి భావితరాలకు ఆదర్శం



మహాత్మా జ్యోతీ రావు పూలే 197వ జయంతి సంధ్భంగా ఆ మహనీయుని విగ్రహానికి కోవూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ పోలంరెడ్డి దినేష్ రెడ్డి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. సామాజిక న్యాయం కోసం మహిళా సాధికారత కోసం ఆయన చేసిన కృషి భావితరాలకు ఆదర్శంగా నిలుస్తుందని ఆయన వేసిన బాటలో నడవడమే ఆయనకు మనం ఇచ్చే గౌరవం అని తెలిపారు.

### ముఖ్యగమనిక

తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు చేస్తున్న కార్యక్రమాలు ప్రతిరోజు ఈ క్రింది ఈ మెయిల్ ఐడికి పంపించగలరు. చైతన్యరథం పత్రికలో వాటిని ప్రచురించడం జరుగుతుంది. మీరు పంపించే కార్యక్రమాల వివరాలకు ఒక ఫోటో జత చేసి, మీ జిల్లా, నియోజకవర్గం పేరును స్పష్టంగా పేర్కొనగలరు. మీ వార్తలు పంపవలసి ఈ మెయిల్ ఐడి

crnews.tdp@gmail.com

## తాను పుట్టిన జాతి జనుల కోసం జీవించిన మహోన్నతుడు : చేజర్ల



తన కోసం తాను జీవించకుండా,తాను పుట్టిన జాతి జనుల విముక్తి కోసం జీవించిన మహోన్నత వ్యక్తి జ్యోతిరావు పూలే టీడిపి నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వర రెడ్డి అన్నారు. మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతి సంద ర్భంగా కోవూరు టిడిపి కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నెల్లూరు పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి చేజర్ల వెంకటేశ్వ ర రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పిం చారు. ఈ సందర్భంగా చేజర్ల వెంకటేశ్వర రెడ్డి మాట్లా డుతూ లింగ వ్యవస్థ, జాతి వివక్ష లేని సమసమాజ స్థాప న కొరకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని, మొట్టమొదటిగా స్త్రీ విద్యకు బాటలు వేసిన వ్యక్తి అని ఆయన అన్నారు. పూలే ఆశయాలను టిడిపి అమలు చేసి చూపిస్తే, వైసీపీ ప్రభుత్వం ఆయన ఆశయాలకు తూట్లు పొడిచిందన్నారు. స్థానిక సంస్థల లో వైసీపీ ప్రభుత్వం బిసిల రిజర్వేషన్లు తగ్గించడము వలన బిసిలు 16 వేల పదవులు కోల్పోయారన్నారు.

చైతన్యరథం



> ఇప్పటి ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి ప్రతిపక్షంలో పాదయాత్రలో విద్యుత్ బిల్లులు ఎలా కడతారని, తాను అధికారంలోకి వస్తే ఒక్క పైసా విద్యుత్ బిల్లు పెంచనని ప్రజలకు మాయమాటలుచెప్పి అధికారం దక్కించుకొని ఇపుడు కరెంటు బిల్లు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్నారు. – బిటెక్ రవి, ఎమ్మెల్సీ

https://www.telugudesam.org/

# పూలే ఆశయాల సాధనకు కృషి చేయాలి



అంటరానితనం పేరుతో తరతరాలుగా అణిచివేతకు గురైన బడుగు, బలహీన వర్గాల ప్రజలకు ఆత్మస్థైర్యం కల్పించి వారి సాధికారిత కోసం కృషిచేసిన మహనీయుడు మహాత్మా జ్యోతిరావు పూలే అని భారతదేశంలో కుల వివక్షకు వ్యతిరేకంగా కోట్లాది ప్రజానీకం కోసం అంటరాని ప్రజల హక్కుల కోసం పోరాడిన జ్యోతిరావు పూలే జీవితం ప్రపంచానికే ఆదర్శనీయమని యువనాయకుడు పుత్తా కృష్ణచైతన్యరెడ్డి అన్నారు. మంగళవారం మహాత్మా జ్యోతిరావుపూలే జయంతి సందర్భంగా స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్య వివక్ష, పేదరికం, ఆర్థిక సమానత్వం నిర్మూలించడానికి పూలే ఎంతో కృషి చేశారన్నారు. సమాజం విద్యాపరంగా ఎదిగినప్పుడే అభివృద్ధి చెందుతుందని కాంక్షించిన దూరదృష్టి కలిగిన సామాజిక తత్వవేత్త అని కొనియాడారు. సమాజంలో సగభాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమజం అభివృద్ధి చెందదని పూలే భావించాడన్నారు.

### పీలేరు పట్టణంలో..



అన్నమయ్య జిల్లా పీలేరు తెలుగుదేశం పార్టీజాతీయ ప్రధాన కార్యదర్శి పీలేరు నియోజకవర్గ బాధ్యులు నల్లారి కిషోర్ కుమార్ రెడ్డి ఆదేశాలమేరకు, మహాత్మ జ్యోతిరావు పూలే జయంతిని పురస్కరించుకొని పీలేరు పట్టణంలో జ్యోతిరావు పూలే విగ్రహానికి తెలుగుదేశం పార్టీ అనుబంధ సంఘం ఆధ్వర్యంలో పూలే విగ్రహానికి పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. రాజంపేట యూత్ కన్వీనర్ స్పోర్ట్స్ మల్లి,నియోజకవర్గ బిసి సెల్ అధ్యక్షులు వసంతల రాజా మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల ప్రజల జీవితాలలో అంటరానితనాన్ని రూపుమాపి కరుడుగట్టిన బ్రాహ్మణ మనువాదానికి వ్యతిరేకంగా పోరాడి పితృస్వామ్య వ్యవస్థకి బానిసలుగా బతుకుతున్న ఆడ బిడ్డల జీవితాలను తన భార్య సావిత్రిబాయి పూలే సహకారంతో జ్ఞానమార్గంలో నడిపిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొనియాడారు.

### మదనపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో..



మదనపల్లి మాజీ శాసనసభ్యులు నియోజకవర్గం ఇంచార్జ్ దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో శ్రీ మహాత్మా జ్యోతిరావు పులే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా దొమ్మలపాటి రమేష్ మాట్లాడుతూ జ్యోతిరావు పులే సమాజానికి చేసిన సేవ స్ఫూర్తిదాయకమని ఆయన సేవలు మరువలేనివని ఆయన జయంతి సందర్భంగా ఆయనను గుర్తుచేసుకుంటూ ఆయన చిత్ర పటానికి ఘన నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి యువ నాయకులు దొమ్మలపాటి యశస్వి రాజ్, నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

### పెనుకొండ తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో..



శ్రీ సత్యసాయి జిల్లా టిడిపి అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే, పెనుకొండ నియోజకవర్గ ఇంచార్జీ బి కే పార్థసారథి ఆదేశాలు మేరకు మహాత్మా జ్యోతిరావు పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు రవిశంకర్, టి ఎన్ టి యు సి రాష్ట్ర కార్యదర్శి పాలడుగు చంద్ర, జిల్లా టిడిపి కార్యనిర్వాహక కార్యదర్శి మునిమడుగు వెంకటరాముడు, జిల్లా అధికార ప్రతినిధి రఘువీర్ చౌదరి, జిల్లా ఆఫీసు సెక్రటరీ సాయి ప్రసాద్, అంగన్వాడి డ్వాక్రా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు నాగమణి, ముస్లిం మైనార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు అత్తర్ కాదిర్, మాజీ సర్పంచ్ సుబ్బరాయుడు, మండల ఉపాధ్యక్షులు నాగరాజు, పట్టణ మహిళా అధ్యక్షురాలు గాయత్రి మండల బి సి సెల్ అధ్యక్షుడు ఆదిశేషు, రైతు సంఘం మండల అధ్యక్షుడు పోతిరెడ్డి, కార్యదర్శి నాగప్ప, పట్టణ బీసీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి ప్రసాద్, క్లస్టర్ ఇంచార్జు చంద్రమౌళి, ఆవుల నరేంద్ర, నంజుండ, నారాయణ నాయక్, టి ఎన్ టి యు సి జిల్లా కార్యదర్శి మహమ్మద్, ముస్లిం మైనార్టీ నియోజకవర్గ ఉపాధ్యక్షుడు వాజిద్, శేఖర్, గొల్ల వెంకటేష్ . సోమందేపల్లి అశ్వర్థ, తదితరులు పాల్గొన్నారు.



బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి, కుల వ్యవస్థ నిర్మూలన కోసం, మహిళల సాధికారత కోసం కృషి చేసిన గొప్ప సంఘసంస్కర్త, సామాజిక విప్లవ యోధుడు, మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుని సేవలను స్మరించుకుంటూ పరిటాల శ్రీరామ్ తో కలసి నివాళులర్పించిన పరిటాల సునీతమ్మ..

### నగరి పట్టణంలో..



జ్యోతిరావుపూలే జయంతి కార్యక్రమాన్ని నగరి పట్టణంలో నిర్వహించిన స్థానిక టిడిపి నాయకులు.

### నంద్యాలపట్టణంలోని భూమా స్వగృహంలో..

మహాత్మా జ్యోతిరావు పూలే జీవితం నేటి సమాజానికి స్ఫూర్తి కావాలని నంద్యాల మాజీ ఎమ్మెల్యే భూమా బ్రహ్మానందరెడ్డి పేర్కొన్నారు. జ్యోతిరావు పూలే జయంతి



సందర్భంగా నంద్యాల పట్టణంలోని భూమా స్వగృహంలో భూమా బ్రహ్మానందరెడ్డి ఆద్వర్యంలో తెలుగుదేశం శ్రేణులు మహాత్ముని చిత్రపటానికి పూలమాలలువేసి నివాళి అర్పించారు. అనంతరం భూమా మాట్లాడుతూ కులం మతం పేరుతో సమాజాన్ని విఛ్చిన్నం చేస్తున్న నేటి రోజుల్లో సమ సమాజ స్థాపనకు కృషి చేసి మానవులంతా ఒకటే అని చాటి చెప్పిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కొని యాడారు.. సమాజంలో నిరక్షరాస్యత పారద్రోలి వివేకవంతులు అయినప్పుడే సమాజం అనేక రుగ్మతల నుండి బయటపడి నవసమాజ స్థాపన జరుగుతుందని నమ్మిన వ్యక్తిగా పూలే ఆ దిశగా తన జీవితాన్ని త్యాగం చేశారన్నారు. నేటి సమాజం, తరం ఇలాంటి మహానుభావుల త్యాగాలను స్ఫూర్తిగా తీసుకుని చెడు రుగ్మతల నుండి బయట పడాలని భూమా కోరారు.

### ఎమ్మిగనూరులో..



మాజీ కేంద్ర మంత్రివర్యులు, తెలుగుదేశం పార్టీ జాతీయ ఉపాధ్యక్షులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం స్థానిక కోట్ల క్యాంపు కార్యాలయము నందు సామాజిక పరివర్తకుడు మహాత్మ జ్యోతిరావు పూలే 196 జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆ మహనీయుని చిత్రపటమునకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ... సమాజంలో కుల వివక్ష, అంటరానితనంపై పోరాటం చేసి వెనుకబడిన బడుగు బలహీన వర్గాలకు హక్కులు, మహిళలకు విద్యా అవకాశాలు కల్పించిన గొప్ప సంఘసంస్కర్త అని కొనియాడారు. చంద్రబాబు నాయుడు హయంలోనే... బీసీల అభివృద్ధి జరిగిందని పేర్కొన్నారు. చంద్రబాబు బీసీలకు స్థానిక సంస్థలలో 34 శాతం రిజర్వేషన్లు కల్పిస్తే... ముఖ్యమంత్రి వై. యస్. జగన్మోహన్ రెడ్డి రిజర్వేషన్లను 24 శాతంనకు కుదించి 16,800 మంది బీసీలను రాజ్యాధికార పదవులకు దూరం చేశారని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కదిరికోట ఆదెన్న, మాజీ జిల్లా వక్ఫ్ బోర్డు డైరెక్టర్ జి.అల్తాఫ్, ఆం.ప్ర.రాష్ట్ర ఉప్పర (సగర) ఫెడరేషన్ మాజీ డైరెక్టర్ ఉప్పర ఆంజనేయులు, రుద్రాక్షల రంగన్న తదితరులు పాల్గొన్నారు.



పలమనేరు నియోజకవర్గంలో

చైతన్యరథం

అణగారినవర్గాల ఆశాజ్యోతి,సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆ మహనీయుని నివాళులు అర్పిస్తున్నాను. పూలే మహాశయుని ఆశయసాధనకి కృషి చేయడం మనందరి బాధ్యత. జై పూలే

- నారా లోకేశ్, టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి



https://www.telugudesam.org/

# టిడిపి ఆధ్వర్యంలో ఘనంగా పూలే జయంతి వేడుకలు







రాష్ట్ర వ్యాప్తంగా టిడిపి ఆధ్వర్యంలో జ్యోతిరావు పూలే జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. జ్యోతిరావు పూలే దేశానికి చేసిన సేవలు గుర్తు చేసుకున్నారు. ఆయన చిత్రపటానికి, విగ్రహాలకు పూలమాలలతో నివాళు లర్పించారు. ఈ సందర్భంగా టిడిపి నేతల మాట్లాడుతూ... అంటరానితనం, కులవ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు మహాత్మ జ్యోతి రావ్ పూలే అని పట్టణ అధ్యక్షుడు పసుపులేటి నాగరాజు కొనియాడారు. మహాత్మా జ్యోతి రావు పూలే సందర్భంగా మంగళవారం ఉదయం రాయదుర్గం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బాల్య వివాహాలను రూపుమాపడంలో పూలే కృషి అనిర్వచనీయం అన్నారు. వితంతు పునర్వివాహాల గురించి పూలే ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చాడన్నారు. వర్ణ వివక్షను రూపుమాపడం కోసం, దళిత బహుజన మహిళా వర్గాల అభ్యున్నతికోసం, మహాత్మాపూలే ఆచరించిన కార్యాచరణ మహెూన్నతమైనదన్నారు. అసమానతలు లేని సమాజం కోసం అలాగే సమానత్వం, హక్కుల కోసం అహర్నిశలు ఎనలేని కృషి చేసిన మహనీయులు మహాత్మా జ్యోతిరావు పూలే అని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. పూలే ఆశయ సాధనకై కృషి చేయాలని అలాగే ఆయన అడుగు జాడల్లో నడవాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి పోరాళ్ల పురుషోత్తం, నాయకుల తిప్పేస్వామి, పైతోట సిద్దన్న, ఉడేగోళం శివ, జిల్లా మైనార్టీ నాయకులు ఉస్మాన్, గపుర్, వేణు, సిమెంట్ శీనా, వై. వెంకటేశులు, కావలి రవి, పైతోట రామంజి, సిమెంట్ శీనా, కల్యం తిప్పేస్వామి, మల్లెషి, జావీద్, భజంత్రి కృష్ణ, దాసరి సత్రి, చిన్ని కృష్ణ, జయరాముడు, నాగరాజు, తమ్మన్న, బంజోబ తదితరులు పాల్గొన్నారు.

**కందుకూరులో....**

కందుకూరు మండల కేంద్రమైన లింక్సుంధరలోని టిడిపి మండల పార్టీ కార్యాలయంలో మహాత్మ జ్యోతిరావు పూలే 196వ జయంతి వేడుకను ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి మండల టిడిపి అధ్యక్షులు వేముల గోపాలరావు పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం ఏర్పాటు చేసిన కేకును కట్ చేశారు. ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇన్చార్జి విశ్వనాథపురం గ్రామ సర్పంచ్ బొల్లినేని నాగేశ్వరరావు తెలుగు యువత అధ్యక్షులు అడపా రంగయ్య టీడిపి నాయకులు గాలంకి ప్రసాదు, గొల్లపల్లి వెంకటేశ్వర్లు, బోడి సురేష్ , నారిబోయిన నారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.

**అవనిగడ్డలో....**

జ్యోతిరావు పూలే 196వ జయంతి సందర్భంగా అవనిగడ్డ టీడీపీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి కృష్ణా జిల్లా తెలుగుదేశం పార్టీ ఉపాధ్యక్షులు మండలి వెంకట్రామ్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ సమాజంలో కుల వివక్షత, అంటరానితనం, కళ్ళారా చూచి వివక్షతను అనుభవించి, సమాజంలో సమానత్వం కోసం సామాజిక విప్లవం కోసం జీవితాంతం పోరాడిన యోధుడు అన్నారు. ఈ కార్యక్రమంలో కొల్లూరి వెంకటేశ్వరరావు, యాసం చిట్టిబాబు, కర్రా సుధాకర్, బండే రాఘవ, ఘంటసాల రాజ మోహన్ రావు, అన్నపురెడ్డి లక్ష్మీనారాయణ, షేక్ బాబావాలి, మండలి రామ్మోహన్రావు, బచ్చు రఘునాథ్, బర్మ శ్రీను, మేగావత్తు గోపి, బచ్చు మురళి, కొండవీటి పాండురంగారావు, అవనిగడ్డ ప్రకాశం, బసవయ్య తదితరులు పాల్గొన్నారు.



## బీసీలకు రక్షణ చట్టం తెస్తామన్న లోకేశ్‌కు అభినందనలు

బిసి వర్గాల మాన, ప్రాణ, ఆస్తి రక్షణకు ప్రత్యేక చట్టం రూపొందించి అమలు చేస్తామని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హామీ ఇచ్చారని, బీసీల రక్షణ, అభివృద్ధికి ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని బెస్త సాధికార కమిటీ రాష్ట్ర కన్వీనర్ యాటగిరి రాంప్రసాద్ అని అన్నారు. మంగళవారం బీసీ హక్కుల సాధకులు మహాత్మ జ్యోతిరావు పూలే 197వ జయంతి సందర్భంగా కడప పాత బస్టాండ్ సర్కిల్లోని పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. టీడీపీ నేతలు టీడీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి లు జి. హరిప్రసాద్, ఎస్. గోవర్ధన్ రెడ్డి, ఎంపీ సురేష్, యాటగిరి రాంప్రసాద్, కొమ్మలపాటి సురేష్లు పాల్గొన్నారు. అనంతరం బెస్త సాధికార కమిటీ ఆధ్వర్యంలో కడప ఎన్టీఆర్ సర్కిల్‌లో లోకేష్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.

## అక్రమ మద్యం పై చర్యలు తీసుకోండి

నెల్లూరు జిల్లాలో అక్రమ మద్యంతోపాటు బెల్ట్ షాపులు విపరీతంగా పెరిగిపోతున్నాయని వీటిపై జిల్లా అధికార యంత్రాంగం వెంటనే చర్యలు తీసుకోవాలని తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు పనబాక భూలక్ష్మీతో పాటు జిల్లా నేతలు విజయమ్మ తదితరులు ఇన్చార్జి కలెక్టర్ రోనంకి కూర్మానాథ్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ మేరకు ఆయన మాట్లాడుతూ తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

## వచ్చే ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరేస్తాం: సవితమ్మ



పెనుకొండ నియోజకవర్గంలో వచ్చే ఎన్నికల్లో టిడిపి జెండా ఎగరేస్తామని టిడిపి రాష్ట్ర కార్యనిర్వహక కార్యదర్శి సవితమ్మ సవాల్ విసిరారు. ఎమ్మెల్యే శంకర్ నారాయణపై విరుచుపడ్డారు. ఆమె మీడియాతో మాట్లాడుతూ పెనుకొండకు నీది టూరిస్ట్ వీసా, నాది పర్మినెంట్ వీసా, నీ వీసా దగ్గర్లోనే ముగుస్తుందని హెచ్చరించారు. నేను పోటీ చేస్తే ఎక్కడ డిపాజిట్స్ కూడా రాకుండా ఎక్కడ ఓడిపోతానో భయం చుట్టుకుని ఇలా వంకర మాటలు మాట్లాడుతూ కులాల మధ్య ప్రాంతాల మధ్య చిచ్చు పెడుతు పబ్బం గడుపుకుంటున్నావని విమర్శించారు. ముందు నీ పార్టీలో నీకు టికెట్ ఉందో లేదో చూసుకో సొంత పార్టీ కార్యకర్తలతో, నాయకులతోనూ చెప్పులతో కొట్టించుకున్న నీకు ఇంకా సిగ్గు రాలేదా అన్నారు. మీ పార్టీ పుట్టినప్పటి నుండి ఎంతోమంది నియోజకవర్గంలో వైసిపి జెండా మోసిన నాయకులు ఉన్నారు వాళ్లకు టికెట్ రాకుండా మీ పార్టీ కి డబ్బులు ఇచ్చి టికెట్టు కొనుకున్న ఘనత నీది అన్నారు. నేను ఇక్కడే పుట్ట ఇక్కడే పెరిగా ఇక్కడే వ్యాపారాలు చేస్తున్న ఇక్కడే రాజకీయం కూడా చేస్తా నీలాగా ఎక్కడి నుంచో వచ్చి ఇక్కడ రాజకీయం చేయలేదన్నారు.

2024లో నిన్ను నియోజకవర్గం నుండి ప్రజలే తరిమి కొడతారని తెలిపారు. 2024లో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరేస్తాం నీవు, నీ తమ్ముళ్ల అక్రమాలు, నీ బినామీ ఆస్తుల చిట్టి విప్పి ప్రజలు ముందర పెడతాం అంటూ పెనుకొండ ఎమ్మెల్యే శంకర్ నారాయణని హెచ్చరించారు.

## చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి



మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు కృష్ణాజిల్లా పర్యటనను విజయవంతం చేయాలని మాజీ ఉపసభాపతి మండలి బుద్ధప్రసాద్ పిలుపునిచ్చారు. మంగళవారం చల్లపల్లి వచ్చిన ఆయన పార్టీ నేతలతో సమావేశమై చర్చించారు. 12వతేదీ బుధవారం సాయంత్రం నాలుగు గంటలకు మచిలీపట్నంలో జరిగే బహిరంగ సభలో చంద్రబాబు నాయుడు పాల్గొంటారని తెలిపారు. మచిలీపట్నంలో రోడ్ షో, ఇదేం ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమంలో పాల్గొంటారని చెప్పారు. తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు తరలివచ్చి, కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

# సంపాదకీయం



పార్టీ పాటలు

## విచ్చలవిడి దుర్వినియోగం

అంతులేని ప్రచార దాహంతో జగన్ ప్రజాధనాన్ని విచ్చలవిడిగా దుర్వినియోగం చేస్తున్నారు. వైసీపీ సర్కార్ పత్రికలకు ప్రకటనల రూపంలో కోట్లు గుమ్మరిస్తున్నది ప్రభుత్వ సొమ్ము ప్రకటనల పాలనట్టుగా తయారైంది. ఈ వ్యవహారం రోజు రోజుకు శృతి మించుతుంది. ఒకే పథకానికి పదేపదే ప్రకటన ఇస్తూ కోట్ల రూపాయల ప్రజల సొమ్మును దుబారా చేస్తున్నారు. సీఎం జగన్ బటన్ నొక్కినప్పుడల్లా సొంతం మీడియాకు, అనుకూల పత్రికలకు పంట పండుతోంది. వైయస్సార్ లా నేస్తం పేరుతో జగన్ సర్కార్ జూనియర్ లాయర్లకు స్టయిఫండ్ ఇస్తోంది. 2,001 మంది లాయర్ లబ్ధిదారులకు కోటి 55 వేల రూపాయలు జగన్ విడుదల చేశారు. కానీ దీన్ని ప్రచారం నిమిత్తం ప్రకటనలు రూపంలో మూడు కోట్ల రూపాయలు ఖర్చు చేసినట్టు విమర్శలు ఆరోపణలు వెలువెత్తుతున్నాయి. ఈ పథకం కింద వరుసగా నాలుగో సారి నిధులు జమ చేశారు. అయితే ఈ పథకాన్ని ఇప్పుడే ప్రారంభిస్తున్నట్టుగా పెద్ద ఎత్తున ప్రకటనలు ఇచ్చారు. ఏ పథకమైన జగన్ బటన్ నొక్కినప్పుడు పెద్ద ఎత్తున ప్రకటనలు ఇవ్వడం ఆనవాయితీగా మారిపోయింది. సాధారణంగా పథకం ప్రారంభించినప్పుడు ప్రభుత్వం ప్రకటనలు ఇస్తుంటుంది. అయితే కొనసాగింపు పథకాలకు కూడా జగన్ సర్కార్ ఏటా కోట్లది ప్రజాధనం వినియోగం చేయడం తలెత్తుతున్నాయి. ప్రచారం విషయంలో గతంలో ఎప్పుడు లేని విధంగా జగన్ ప్రభుత్వం ఎన్నో కొత్త పద్ధతులు అలంబిస్తుంది. అధికారంలోకి రాగానే ప్రభుత్వ కార్యాలయాలకు పార్టీ రంగులు వేయించారు. ఎక్కడ చూసినా ప్రభుత్వ ఆఫీసులో ఆయన ఫోటోలు పెట్టించారు. రైతు పట్టాదారు పాస్ పుస్తకాలు, ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ పీ చీటీలు దేనిని వదలకుండా ప్రచారానికి వాడుకుంటున్నారు. కేంద్ర ప్రభుత్వం కూడా ఈ విషయాన్ని గమనిస్తోంది. ఇందుకు పార్లమెంట్ సాక్షిగా ఆర్థిక మంత్రి సీతారామన్ అన్న మాటలు ఒక్కసారి గుర్తు చేసుకోవాల్సిన అవసరం ఉంది. ఒక రాష్ట్ర ప్రభుత్వం సమయానికి ఉద్యోగులకు జీతాలు కూడా ఇవ్వలేని పరిస్థితి వచ్చిందని అన్నారు. సదరు ప్రభుత్వం నిధులను భారీగా ప్రకటనలకు ఖర్చు చేయటమే దుస్థితి కారణమని ఆర్థిక మంత్రి అన్నది నేరుగా రాష్ట్రం పేరు ప్రస్తావించకపోయినప్పటికీ అది జగన్ సర్కారుకు ఉద్దేశించి సట్టివేసని అప్పట్లో అభిప్రాయాలు వ్యక్తమయ్యాయి. పథకాలు ప్రవేశపెట్టి అవసరమైన సాయం చేయడంలో తప్పు ఏమీ లేదు గాని కానీ కోట్ల రూపాయలు ప్రకటన రూపంలో ఖర్చు చేస్తే ఆయనకు ప్రచారం తప్ప ప్రజలకు ప్రయోజనం ఉండదు. ఇలా కోట్ల రూపాయలు ప్రకటనల రూపంలో విచ్చలవిడిగా ఖర్చు చేస్తే ప్రచారం తప్ప ఫలితం ఉండదు. ఆ సొమ్మును సంక్షేమ పథకాలు కేటాయిస్తే ప్రజలకు ఎంతో ప్రయోజనం చేకూరుతోంది. కానీ జగన్ కావాల్సింది ప్రజా సంక్షేమం కాదు, ఓట్లు కాబట్టి ఆ ప్రకటనల ద్వారా ఆయన ఈ ఆనవాయితీ మానుకుంటారని ఆశించలేము. సకాలంలో జీతాలు, పెన్షన్లు రాక ఇబ్బంది పడుతున్న వారు లక్షల్లో ఉన్నారు. వారు ప్రజలే, వారి కష్టాలు జగన్ కు తెలియనవి కాదు కదా. వారు ఇబ్బందులు పడకుండా హాయిగా జీవించేటట్టు చేయాలన్న ఆలోచన జగన్ కు. ఉద్దండుల్కైన అయిన సలహాదారులకు తట్టలేదేమో.

# తెలుగు ప్రతిష్టకు చిరునామా రామోజీరావు



అయ్యన్నపాత్రుడు, మాజీ మంత్రి

రామోజీరావు అంటే ఎవరనుకున్నావని సీఎం జగన్ కు మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు విలేకరుల సమావేశంలో హెచ్చరించారు. రామోజీరావు అంటే తెలుగు ప్రజల ఆస్తి అని. 1974లో ఈనాడు పేపరు స్థాపించి అప్పటి ఉమ్మడి రాష్ట్రంలో ప్రతి ఇంటికి పేపరు పంపించి ప్రపంచంలో ప్రతి విషయం ప్రజలకు తెలిసేలా చేశారన్నారు. దేశంలో ప్రజాస్వామ్యానికి ఆపద కలిగినప్పుడు, ఎన్టీఆర్ పార్టీ పెట్టిన సమయంలో ప్రజలను చైతన్యవంతం చేసి ఎన్టీఆర్ కి అండగా ఉండి, ప్రజాస్వామ్యాన్ని కాపాడిన మహెూన్నత వ్యక్తి రామోజీరావని కొనియాడారు. తెలుగువారి పచ్చళ్లను (ఆవకాయ, టమోటో, అల్లం ఇలాంటి చాలా పచ్చళ్ళు) తయారు చేయించి దేశ విదేశాలకు పంపించి, ఆంధ్రుల రుచులను ప్రపంచ దేశాలకు వ్యాప్తి చెందేలా ప్రోత్సహించారని ప్రశంసించారు. భారతదేశం లోని ఎక్కడా లేని విధంగా హైదరాబాద్ లో రామోజీ ఫిల్మ్ సిటీ స్థాపించి టూరిజంను ప్రోత్సహించిన వ్యక్తి రామోజీరావని, మన తెలుగు రాష్ట్రాల చిత్ర పరిశ్రమలే కాకుండా ఇతర రాష్ట్రాల సినీ పరిశ్రమల వాళ్ళు వచ్చి ఇక్కడ చిత్ర నిర్మాణాన్ని ఏర్పాటు చేసుకున్నట్లుగా ప్రోత్సహించిన వ్యక్తి ఆయన అని అన్నారు. అంతేకాకుండా స్వయంగా ఆయనే చిత్ర నిర్మాణాన్ని చేపట్టి అనేక ఉత్తమ సినిమాలు తీసి ప్రజలను చైతన్య పరిచిన వ్యక్తి అని పేర్కొన్నారు. ఈ చిత్ర నిర్మాణం ద్వారా, ఫిల్మ్ సిటీ ద్వారా ఎంతో మంది నటీ, నటులను, టెక్నిషియన్స్‌ని ప్రోత్సహించారన్నారు. అంతేకాకుండా ప్రచారాన్ని ఆశించకుండా ఎన్నో సామాజిక సేవలు, 55 స్కూల్స్ , 4 వృద్ధాశ్రమాలు , వంద ఆశ్రమాలకి వివిధ సాయాలు , పెదపారపూడి లాంటి గ్రామాలని దత్తత తీసుకొని దాదాపు 10 కోట్ల అభివృద్ధి పనులు, కొవిడ్ మహమ్మారి సమయంలో 20 కోట్లు ఇచ్చారన్నారు. మొన్న హైదరాబాద్ వరదలప్పుడు 5 కోట్లు, ఇలా ప్రతిసారీ తెలుగు రాష్ట్రాల నుండి అత్యధిక 24 ఇచ్చింది ఆయనేనని గుర్తుచేశారు. 1962 లో రామోజీ గారు మార్గదర్శి చిట్ ఫండ్ సంస్థ ప్రారంబించి, దినదినాభివృద్ధి చెంది, ఇప్పటికీ 108 బ్రాంచీలు, సుమారు 3 లక్షల మందికి ఉపాధి కల్పించిన వ్యక్తిని, అవమానించే విధంగా సిఐ సిఐడి వాళ్ల చేత ఇలా వేధించడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. మార్గదర్శి చిట్స్ లో ఎవరికైనా ఇష్టం లేకపోతే డబ్బులు వెనక్కి తీసుకోమని కూడా ఆయన చెప్పారని అన్నారు. రామోజీరావు కేవలం కమ్మ కులస్తుడని, ఆనాడు ఎన్టీఆర్ గారు పార్టీ స్థాపించినప్పుడు అండగా ఉన్నారని కక్షకట్టుకుని, సాక్షి పేపర్, టీవీ వ్యాపారానికి అడ్డొస్తున్నారన్న దురాలోచనతో ఎవరో పనికిమాలిన వాడు చేసిన ఫిర్యాదు పై ముఖ్యమంత్రి జేబు సంస్థ అయిన సిఐడి చేత రామోజీని ఎ1 గా, శైలజ గని ఈ 2 ఎటుగా చేర్చడం తెలుగు వారందరూ ఖండించవలసిన విషయమని అన్నారు. అసలు జగనే ఒక పెద్ద ఆర్థిక నేరస్తుడు, బెయిల్ మీద తిరుగుతున్న నేరస్తుడని అన్నారు, తన లాగే అనుకొని అందరిపై అందరినీ దొంగ అని బురద జల్లడం పద్ధతి కాదన్నారు. గౌరవనీయుడైన ఉన్న 86 సంవత్సరాల వయస్సున్న వ్యక్తిని ఈ విధంగా ఇబ్బంది పెట్టడం ఎంతవరకు సమంజసమాన్నారు. జగన్ ఇప్పటికైనా బుద్ధి తెచ్చుకుని ఇటువంటి తప్పుడు పనులకు స్వస్తి పలకాలని ఆయన కోరారు. బతికితే రామోజీరావులా ఒక్కరోజు బతకాలని మొన్న మ్యూజిక్ డైరెక్టర్ కీరవాణి అన్న మాటలను ఆయన సందర్భంగా ఉదాహరించారు. రామోజీ ఒక వ్యక్తి కాదు, ఆయన ఒక శక్తి అంతే కాకుండా పద్మవిభూషణ్ అవార్డు అందుకున్న గౌరవప్రదమైన వ్యక్తి అని చెప్పారు. ఇన్ని తప్పులు చేస్తున్న జగన్ రె. భవిష్యత్తులో కచ్చితంగా తగిన మూల్యం చెల్లించుకోవలసి వస్తుందని హెచ్చరించారు.

## వాలంటీర్ల వ్యవస్థ జగన్ సొంత ఆస్తినా: వంగలపూడి అనిత

బటన్లు ఎంతనొక్కినా ప్రజలు తనను నమ్మడంలేదని భావించిన జగన్, తనపార్టీ ఎమ్మెల్యే లు, వైసీపీనేతలు, కార్యకర్తలు, వాలంటీర్ల చేతికి సంచులిచ్చి ప్రతిఇంటికీ తన బొమ్మతో కూడి న స్టిక్కర్లు అంటించే కార్యక్రమానికి తెరలేపాడని, ప్రజలసొమ్మని ముఖ్యమంత్రి తన ఇష్టాను సారం తనప్రచారపిచ్చికి వాడుకుంటున్నాడని తెలుగు మహిళ రాష్ట్రఅధ్యక్షురాలు వంగలపూ డి అనిత తెలిపారు. మంగళగిరిలోని పార్టీ జాతీయకార్యాలయంలో మంగళవారం ఆమె విలేకరులతో మాట్లాడారు. "వాలంటీర్లు ప్రభుత్వఉద్యోగులని చెప్పి, వారికి ప్రజలసొమ్మని జీతంగాఇస్తున్న జగన్, వారితో తనసొంత కార్యక్రమాలు ఎలా చేయించుకుంటాడు? ఇంటింటికీ తనబొమ్మతో కూడిన స్టిక్కర్లు అతికించే కార్యక్రమంలో వారిని ఎలా భాగస్వామ్యిన్నిచేస్తాడు. ఏపీ ప్రివెన్షన్ యాక్ట్ 1997ప్రకారం ప్రభుత్వఉద్యోగులు రాజకీయపార్టీలకు సంబంధించిన కార్యక్రమాల్లో పాల్గొన కూడదు. అలానే ప్రజలకు ఇష్టంలేకుండా వారిఇళ్లముందు ఎలాంటి పోస్టర్లు, స్టిక్కర్లు అంటించకూడదు. రాష్ట్రంలో ప్రజాస్వామ్యం స్థానంలో జగన్ స్వామ్యం నడుస్తోంది. వాలంటీ ర్లు ప్రభుత్వచట్టాలకు విరుద్ధంగా, జగన్ స్వామ్యాన్ని అనుసరిస్తూ, స్టిక్కర్ల అంటించడం వం టి దిక్కుమాలిన పనులు చేయడంద్వారా జైలుశిక్షలు అనుభవించాల్సి రావచ్చు. జగన్ బొమ్మతోకూడిన స్టిక్కర్లను షర్మిల, సునీతల ఇంటిగోడలపై అతికించే దమ్ము, ధైర్యం ఈ ప్రభుత్వానికి ఉన్నాయా? జగన్ ప్రజలనమ్మకం, వారిభవిష్యత్ ఎలా అవుతాడో చెప్పాలి. ఆ పేరుతో ముద్రించిన స్టిక్కర్ల నే నేరుగా వై.ఎస్.షర్మిల, వై.ఎస్.సునీతల ఇళ్లగోడలకు అంటించే దమ్ము, ధైర్యం ఈ ప్రభు త్వానికి ఉందా? తనచెల్లెళ్ల ఇంటివద్ద జగన్ బొమ్మతోకూడిన స్టిక్కర్లు అంటించాకే, ప్రజల ఇళ్ల గోడలపై అంటించాలి. తనచెల్లెళ్లు, తనకుటుంబసభ్యులే జగన్ ను నమ్మకపోతే, సామా న్యప్రజలు ఎలా నమ్ముతారు? జగన్ బొమ్మతో కూడిన స్టిక్కర్లతయారీకి అంతా ప్రజలసొ మ్మే ఖర్చుపెట్టారు. ప్రజలసొమ్ముతో ముద్రించిన స్టిక్కర్లను ప్రజలఇళ్లగోడలపై అతికించడానికి మరలా ప్రజలసొమ్మే ఖర్చుపెట్టడం సిగ్గుచేటు. జగన్ పేరుతో అతనిబొమ్మతోకూడిన స్టిక్కర్లు అతికించాక, ఎంతమంది ప్రజలు గోడలపై వాటిని అలానే ఉంచుతున్నారో పరిశీలించుకోండి. విశాఖస్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై పొరుగురాష్ట్రం వారు మాట్లాడుతుంటే జగన్ ఎందుకు నోరువిప్పడు? విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణపై జగన్ నోరువిప్పడు. ఎందుకంటే కేంద్రంతో పెట్టుకుంటే ఎక్కడ తనను లోపలేస్తారో అన్నభయం. ఆభయంతోనే ప్రత్యేకహెూదా గురించి, కేంద్రంనుంచి రాష్ట్రానికి రావాల్సిన నిధులు, పోలవరానికి నిధులు, అమరావతి నిర్మాణానికి నిధులు వేటీ గురించి మాట్లాడడు. జగన్ చేతగానితనంతో రాష్ట్రానికి రావాల్సిన అనేకపరిశ్రమలు పొరుగు రాష్ట్రాలకు వెళ్లిపోయాయి. పక్కరాష్ట్రం వారు విశాఖస్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ, తాము మినరల్ కార్పొరేషన్ తరపున బిడ్ వేస్తామంటున్నా జగన్‌కు, అతనిప్రభుత్వానికి సిగ్గులేకుండా పోయింది.



ప్రజావాణి

చైతన్యరథం

https://www.telugudesam.org/



జగన్ చేతిలో నుంచి రాష్ట్రాన్ని కాపాడుకోవడం కోసం ప్రజల్లో చైతన్యం తీసుకురావడానికి "ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి" అనే కార్యక్రమానికి మచిలీపట్నం వస్తున్న చంద్రబాబుకు ఘనస్వాగతం పలికి. బహిరంగ సభను విజయవంతం చేద్దాం. - కాగిత కృష్ణ ప్రసాద్

# జగన్ స్వార్థ రాజకీయాలకు దళితులు బలి: జవహర్



అయేషామీరా హత్యకేసులో సత్యంబాబు అనే దళితుణ్ణి అన్యాయంగా అరెస్ట్ చేసి, అతని జీవితాన్ని రాజశేఖరరెడ్డి సర్వనాశనం చేశారని, అదే మాదిరిగా జగన్మోహన్ రెడ్డి అధికార దాహానికి దళితులే బలవుతున్నారని టీడీపీ సీనియర్ నేత, మాజీమంత్రి కే.ఎస్.జవహర్ స్పష్టంచేశారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ... "ప్రతిపక్షనేతగా ఉన్నప్పుడు జగన్ విశాఖపట్నం విమానాశ్రయంలో అధికారం కోసం కోడికత్తి డ్రామా ఆడాడు. ఆరోజు జగన్‌కు అయిన గాయం ఎంతది.. ఆయన వేయించుకున్నకుట్లు ఎన్ని? అదేరోజున జగన్ మీడియాతో మాట్లాడుతూ, "జయలలితకు జరిగినట్టే తనకు జరుగుతోందనే అనుమానం కలుగుతోందని, ఏపీ ప్రభుత్వాన్ని, అక్కడి పోలీస్ వ్యవస్థను తానునమ్మడంలేదని" చెప్పుకొచ్చాడు. కోడికత్తితో తనభుజానికి చిన్నగాయమైతే, ఆయన ఏపీలో చికిత్స తీసుకోకుండా నేరుగా హైదరాబాద్ వెళ్లి, అక్కడ న్యూరోసర్జన్ వద్ద గాయానికి కట్టు కట్టించుకున్నాడు. ప్లాన్ చేసి గాయం చేసుకోవడం తర్వాత ఎలా నటించాలనే ఆలోచన జగన్ ముందే చేశాడని అప్పుడే ప్రజలకు అర్థమైంది. జగన్ ఈరోజు కోడికత్తి ఘటనపై చిలుకపలుకులు పలుకుతున్నాడు. ఘటన జరిగిననాడు కుట్రకోణం ఏమిటో తేల్చకుండా, దాడిని మాత్రమే చూశారంటూ, కోర్టులో పిటిషన్ వేసి, కోడికత్తి కేసు విచారణను అడ్డుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. బాబాయ్ వివేకాను దారుణంగా హత్యచేయించి, దాన్నికూడా జగన్ తన రాజకీయానికి వాడుకున్నాడు. కోడికత్తి ఘటనలో నిందితుడిగా పేర్కొన్న దళితుడైన శ్రీనివాస కుటుంబం తమబిడ్డను అన్యాయంగా ఈ కేసులో ఇరికించారని నెత్తీ నోరు బాదుకుంటోంది. జగన్ దళితుల్నే బలిచేస్తూ, తన రాజకీ యు పీఠాన్ని సుస్థిరంచేసుకోవడానికి ప్రయత్నిస్తున్నాడు. " అని తెలిపారు

డాక్టర్ సుధాకర్‌ను వేధించి చంపడం మొదలు, మొన్న జరిగిన డాక్టర్ అచ్చెన్న మృతి వరకు జగన్ వ్యవహారశైలి చూస్తే, అంబేద్కర్ మహనీయుడు చెప్పినట్టుగా పులుల్ని బలి ఇవ్వరు మేకల్నే ఇస్తారు అన్నట్టు ఉందన్నారు. రాష్ట్రంలోని 40లక్షల కౌలురైతుల్లో 80శాతం మంది దళితులే ఉన్నారు. వారికి పంటలసాగుకి రుణాలు ఇప్పించడంకోసం టీడీపీ ప్రభుత్వం 2018-19లో రూ.4వేలకోట్లు కేటాయించిందన్నారు. ఆ మొత్తాన్ని జగన్ కేవలం రూ.1500కోట్లకే పరిమితం చేశారని మండిపడ్డారు. దళితుల ఆత్మగౌరవాన్ని హరిస్తూ, వారిప్రాణాలు తీస్తూ, దళిత ఆడబిడ్డల మానప్రాణాలతో జగన్, అతని ప్రభుత్వం చెలగాటమాడుతోందని విమర్శించారు.

కోడికత్తి కేసు బాధితుడైన శ్రీనివాస్‌కు జగన్ ఎప్పుడు విముక్తికల్పిస్తాడో చెప్పాలని డిమాండ్ చేశారు. జగన్ కోర్టుకు హాజరుకాకుండా శ్రీనివాస్ బయటకురాలేడు. కోడికత్తి ఘటన జరిగిన నాడే, వైద్య సిబ్బంది జగన్‌కు అయిన గాయం చాలాచిన్నదని, ప్రమాదమేమీ లేదని తేల్చారన్నారు. కానీ జగన్ కావాలనే, ఏపీలో ఉన్న టీడీపీ ప్రభుత్వాన్ని అల్లరిచేయడానికి, హైదరాబాద్ వెళ్లి నాటకాలాడారని అన్నారు. జగన్ వ్యవహారశైలి ఏరుదాటాక తెప్పతగలేసే విధంగా ఉందన్నారు. కోడికత్తి శీను చేయని నేరానికి 4 ఏళ్లుగా సెంట్రల్ జైల్లో మగ్గిపోతున్నారన్నారు. గతఎన్నికల్లో లబ్ధిపొందడానికి కోడికత్తి ఘటనతో అమాయకుడైన శ్రీనివాస్‌ను, గొడ్డలిపోటుతో సొంత బాబాయ్ వివేకాను బలితీసుకున్న జగన్, ఈసారి ఎన్నికలకోసం ఎవర్ని బలిచేస్తున్నాడో చెప్పాలన్నారు. జగన్ తన కుయుక్తులు, కుట్రలకు ముగింపు పలకకపోతే, దళితులు ఆయనకు శాశ్వతంగా ముగింపు పలకడానికి సిద్ధంగా ఉన్నారు. జగన్ తక్షణమే కోడికత్తి కేసు శ్రీనివాస్ తల్లిదండ్రుల్ని ఆదుకోవాలి." అని ఆయన డిమాండ్ చేశారు.

# ప్రజలపై విద్యుత్ బాదుడు : పట్టాభి



జగన్ చాలా అద్భుతంగా 2023-24 ఆర్థికసంవత్సరంలో కూడా తన బాదుడే బాదుడు కార్యక్రమాన్ని నిర్విఘ్నంగా కొనసాగిస్తున్నాడని, 2019కి ముందు ఏ మాయమాటలతో ప్రజల్ని మోసగించాడో, మరలా అంతకుపదింతలు జనాన్ని మోసగిస్తూ, 2024ఎన్నికల్లో కూడా లబ్ధిపొందాలని చూస్తున్నాడని, తమను నిలువునామోసగించి, రాష్ట్రాన్ని సర్వనాశనం చేసిన జగన్ తమ నమ్మకం కాదు.. తమపాలిట పెద్దవిలన్ అని ప్రజలు వాపోతున్నారని టీడీపీ జాతీయఅధికార ప్రతినిధి కొమ్మారెడ్డి పట్టాభిరామ్ తెలిపారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ ఈ సంవత్సరం కొత్తగా రూ.5,500కోట్ల విద్యుత్ భారాన్ని ప్రజలపై వేస్తున్నందుకు కృతజ్ఞతగా ఇంటింటికీ జగన్ ముఖచిత్రంతో కూడిన స్టిక్కర్లు అంటించుకోవాలా? అని ప్రశ్నించారు. "తన బాదుడేబాదుడులో భాగంగా జగన్ మరోసారి ప్రజలపై విద్యుత్ ఛార్జీల భారం వేస్తున్నా డు. 4ఏళ్లలో ట్రూఅప్ ఛార్జీలు, శ్లాబ్‌ల మార్పు, ఛార్జీలపెంపు, తదితర మార్గాల్లో రూ.15వేల కోట్లభారాన్ని జగన్ ఇప్పటికే ప్రజలపై వడ్డించాడు. తాజాగా ఈ ఆర్థికసంవత్సరంలో మరో రూ.5,500కోట్ల విద్యుత్ ఛార్జీల బాదుడికి జగన్ రంగం సిద్ధంచేశాడు. మరలా ప్రజలు తనకు అవకాశమివ్వరని భావించే, తన అవినీతి దాహం తీర్చుకోవడం కోసం ప్రజలపై తన బాదుడే బాదుడు కార్యక్రమాన్ని అప్రతిహతంగా కొనసాగిస్తూ, తాజాగా ఈ సంవత్సరంలో నెలకు రూ.460కోట్లచొప్పున, సంవత్సరానికి రూ.5,500కోట్ల విద్యుత్ ఛార్జీలబాదుడుకి సిద్ధమ య్యాడు.

మార్చి 01, 2023న ఫ్యూయల్ అండ్ పవర్ పర్చేజ్ కాస్ట్ అడ్జస్ట్ మెంట్ (ఎఫ్.పీ.పీ.సీ.ఏ) వారు ఇచ్చిన ఆర్డర్ కాపీలోని వివరాలు ఇలాఉన్నాయి. 2021-22ఆర్థికసంవత్సరంలో రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి విపరీతంగా ఖర్చుచేసినట్టు, దానికి సంబంధించి వినియోగదారుల నుంచి వసూలు చేసిన దానికి, ప్రభుత్వం చేసిన కొనుగోళ్లకు మధ్య చాలా తేడా వచ్చినందుకు రూ.3,082కోట్ల తేడా వచ్చినందున ఆ భారాన్ని వినియోగదారులపై మోపాలని నిర్ణయించారు. పాలకుల కమీషన్ల కక్కుర్తి, విద్యుత్ కొనుగోళ్లలో జరిగిన అవినీతి, అసమర్థపాలన వల్ల 2021-22 సంవత్సరంలో వచ్చిన రూ.3,082కోట్ల నష్టాన్ని ఈ ఆర్థిక సంవత్సరంలో వినియోగదారులనుంచి వసూలుచేయాలని నిర్ణయించారు.

ఈ మొత్తాన్ని వినియోగదారులనుంచి వసూలుచేయడానికి నాలుగుక్వార్టర్ల కాలాన్ని ప్రామాణికంగా పెట్టుకున్నారు. ఏప్రియల్, మే, జూన్ ఒక క్వార్టర్, జూలై, ఆగస్ట్, సెప్టెంబర్ రెండో క్వా ర్టర్, అక్టోబర్ నవంబర్, డిసెంబర్ కాలాన్ని 3వ క్వార్టర్ గా, జనవరి, ఫిబ్రవరి, మార్చిని 4వ క్వార్టర్ గా విభజించి రూ.3082కోట్ల వసూలుకి సిద్ధమయ్యారు. తొలి క్వార్టర్ లో యూనిట్ కి 20పైసలు, 2వక్వార్టర్ లో యూనిట్ కి 63పైసలు, 3వ క్వార్టర్ లో యూనిట్ కి 57పైసలు, 4వ క్వార్టర్లో యూనిట్ కి 66పైసలు పెంచాలని నిర్ణయించారు. 4 క్వార్టర్లకు కలిపి ఒక్కో యూనిట్ కి సరాసరిన ఈ సంవత్సరం మొత్తమ్మీద 51పైసల చొప్పున భారంవేస్తున్నాడు సైకో జగన్. దానివల్ల వినియోగదారులపై రూ.3,082కోట్ల భారం పడుతోంది." అని వివరించారు.

ఏపీ. ఈ.ఆర్. సీ యాక్ట్ లో కొన్ని సవరణలుచేస్తూ ఇంకా బాదడానికి ఈ ముఖ్యమంత్రి ఏకంగా గెజిట్ నోటిఫికేషన్లు ఇచ్చేస్థాయికి వచ్చేశారన్నారు. గెజిట్ ద్వారా ఏపీ.ఈ.ఆర్.సీ.లో 4వ అమెండ్ మెంట్ తీసుకొచ్చిన జగన్ ప్రభుత్వం, నెలానెలా ఆటోమేటిగ్గా బాదుడు భారం ప్రజలపై పడేలా చట్టంలో మార్పులుచేశారన్నారు.

గెజిట్ నోటిఫికేషన్ పేజ్‌నెం-4లో ఏ నెలకు ఆనెల అదనంగా యూనిట్ కి 40పైసలు అదనపు భారం ప్రజలపై మోపుతూ, వసూలు చేసుకునేలా చట్టసవరణ చేశారన్నారు. ఈ ఏప్రియల్ నెలనుంచే రూ.5,500 కోట్ల విద్యుత్ ఛార్జీలభారాన్ని (నెలకు రూ.460కోట్లు) ప్రజలపై వేసేందుకు జగన్ సర్వంసిద్ధం చేశారన్నారు. ఇలా బాదుళ్లతో ప్రజల్ని చావగొడుతున్నందుకు జగనే మానమక్షం అనాలా? ప్రజలు జగనే మా విలన్ అంటున్నారు తప్ప, మా నమ్మకం నువ్వే జగన్ అని కాదన్నారు.

చంద్రబాబు 2014-19మధ్యలో పైసా విద్యుత్ భారం ప్రజలపై మోపలేదన్నారు. పైగా విద్యుత్ కొరతలు లేకుండా నాణ్యమైన విద్యుత్ అందించారన్నారు. కానీ జగన్ వచ్చాక రైతులకు, ప్రజలకు నాణ్యమైన విద్యుత్ లభించడంలేదన్నారు. పైగా వేలకోట్లభారాన్ని విద్యుత్ ఛార్జీలపేరుతో ప్రజలపై వేశారని మండిపడ్డారు. ఈ విధంగా ప్రజల్ని విద్యుత్ ఛార్జీల భారంతో పీక్కుతింటున్న జగన్‌ను ఛీకొట్టక, బ్రహ్మరథం పడతారా? రూ.5,500కోట్ల భారం ఎలామోపుతారని, తాము ఎలా బతకాలని స్టిక్కర్లు వేయడానికి వచ్చే వైసీపీనేతలు, కార్యకర్త లు, వాలంటీర్లను ప్రజలు చొక్కాపట్టుకొని నిలదీయాలన్నారు. ఈ సరికొత్త బాదుడుపై మంత్రి పెద్దిరెడ్డి ఏంసమాధానం చెబుతారని నిలదీశారు. ఎప్పుడు బటన్ నొక్కి జగన్‌ను ఇంటికి సాగనంపుదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారన్నారు. వచ్చే నెల వచ్చే కరెంట్ బిల్లులు ప్రజలకు కచ్చితంగా షాక్ కొట్టేలానే ఉంటాయని, ప్రజలు నేరుగా బిల్లులు పట్టుకోకుండా జాగ్రత్తపడాలన్నారు. ఈ ఎండాకాలంలో కూలర్లు, ఏ.సీలతో సేదతీరుదామని భావిస్తున్న ప్రజలకు పాతరోజుల్లో మాదిరి తాటాకు విసనకర్రల్ని నమ్ముకునే పరిస్థితి జగన్ కల్పించారని ఆయన ఎద్దేవాచేశారు.

చైతన్యరథం
https://www.telugudesam.org/



భారత్‌లో ముస్లిం మైనార్టీలపై దాడి జరుగుతుందంటూ పశ్చిమ దేశాల్లో వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండించారు. ప్రపంచంలోనే అత్యధిక ముస్లిం జనాభా ఉన్న రెండో దేశం భారత్. ఇస్లామిక్ దేశమైన పాకిస్థాన్ కంటే భారత్‌లోనే ముస్లిం ప్రజల జీవనం మెరుగ్గా ఉంది.

- నిర్మలా సీతారామన్, ఆర్థిక శాఖామంత్రి

# హైకమాండ్‌పై సచిన్ వార్ !

## అంత:కలహాలతో కాంగ్రెస్ సతమతం



కాంగ్రెస్ తనకు హెచ్చరిక జారీ చేసినప్పటికీ, రాజస్థాన్ మాజీ ఉప ముఖ్యమంత్రి సచిన్ పైలట్ మంగళవారం ఇక్కడ షహీద్ స్మారక్ వద్ద పగటిపూట నిరాహార దీక్షకు కూర్చున్నారు. వసుంధర రాజే నేతృత్వంలోని రాష్ట్రంలోని గత బిజెపి ప్రభుత్వానికి సంబంధించిన అవినీతి కేసులపై చర్య తీసుకోవాలని డిమాండ్ చేశారు. పైలట్ మంగళవారం ఉదయం షహీద్ స్మారక్ వద్దకు చేరుకున్నారు. అక్కడ ఆయన మద్దతుదారులు అతని కోసం వేచి ఉన్నారు. కేంద్ర మాజీ మంత్రి, సంఘ సంస్కర్త జ్యోతిరావు పూలే జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి నిరాహార దీక్షకు కూర్చున్నట్లు పీటీఐ పేర్కొంది. షహీద్ స్మారక్ వద్దకు చేరుకునే ముందు కాంగ్రెస్ నాయకుడు తన నివాసం నుంచి 22 గోడౌన్ సర్కిల్‌కు వెళ్లి పూలే విగ్రహం వద్ద నివాళు లర్పించారు. పైలట్ చర్యలను ఖండిస్తూ ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ (ఏఐసీసీ) రాష్ట్ర ఇన్‌చార్జి సుఖ్‌జీందర్ సింగ్ రంధావా ఒక ప్రకటన విడుదల చేశారు. "సచిన్ పైలట్ నిరాహార దీక్ష పార్టీ ప్రయోజనాలకు విరుద్ధం. పార్టీ వ్యతిరేక చర్య. సొంత ప్రభుత్వంతో ఏదైనా సమస్య ఉంటే మీడియాలో, ప్రజల్లో కాకుండా పార్టీ వేదికల్లోనే చర్చించుకోవచ్చు. నేను గత 5 నెలలుగా ఇన్‌ఛార్జ్‌గా ఉన్నాను. పైలట్ నాతో ఈ అంశంపై ఎప్పుడూ చర్చించలేదు. ఆయన కాంగ్రెస్ పార్టీకి తిరుగులేని ఆస్తి కాబట్టి ప్రశాంతంగా మాట్లాడాలని నేను ఇప్పటికీ విజ్ఞప్తి చేస్తున్నాను" అని ప్రకటనలో పేర్కొంది. షహీద్ స్మారక్ వద్ద నిరసన గత పాలక బిజెపి పాలనపై ఆరోపించిన నేరాలు లక్ష్యంగా చేసుకున్నప్పటికీ తదుపరి ముఖ్యమంత్రి ఎవరనే తీవ్ర వివాదాస్పద సమస్యను పరిష్కరించడానికి కాంగ్రెస్ నాయకత్వాన్ని బలవంతం చేసే చర్యగా సచిన్ పైలట్ పిలుపుని చాలామంది భావిస్తున్నారు. రాజస్థాన్‌లో బిజెపి హయాంలో జరిగిన అవినీతి కేసులపై దర్యాప్తు చేయడంలో అశోక్ గెహ్లాట్ నేతృత్వంలోని ప్రభుత్వం విఫలమైందని పైలట్ ఆదివారం ఆరోపించారు. చర్య కోసం ఒత్తిడి చేయడానికి ఒక రోజు నిరాహార దీక్ష ప్రకటించారు. పైలట్ డిమాండ్‌ను ప్రస్తావించకుండా, అశోక్ గెహ్లాట్ ముఖ్యమంత్రిగా ఉన్న తమ ప్రభుత్వం ప్రజలకు ప్రయోజనం చేకూర్చే పథకాలను అమలు చేసిందని, ఈ మైలురాయి విజయాల బలంతో ఈ ఏడాది చివరిలో పార్టీ పునరుద్ధరించబడుతుందని కాంగ్రెస్ గతంలో ఢిల్లీలో ఒక ప్రకటన విడుదల చేసింది. జైపూర్‌లోని తన నివాసంలో జరిగిన విలేకరుల సమావేశంలో పైలట్ మాట్లాడుతూ, 'గత వసుంధర రాజే ప్రభుత్వం చేసిన అవినీతిపై (గెహ్లాట్ ప్రభుత్వం) ఎటువంటి చర్యలు తీసుకోలేదని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి పదవిపై 2018 డిసెంబర్‌లో ప్రభుత్వం ఏర్పడిన సమయంలో గెహ్లాట్, పైలట్ మధ్య గొడవ మొదలైంది. 2020 జూలైలో పైలట్, కాంగ్రెస్ ఎమ్మెల్యేల్లో

## ఈడీ ఎదుట హాజరైన తేజస్వి యాదవ్

బిహార్ ఉపముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ మంగళవారం ఇక్కడ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) ముందు విచారణకు హాజరయ్యారు. భూకుంభకోణం కేసులో విచారణకు ఆయన హాజరయ్యారు. ఆర్జేడీ అధినేత, బిహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ కుమారుడు 33 ఏళ్ల యాదవ్ ఉదయం 10:45 గంటలకు కార్కేడ్‌తో సెంట్రల్ ఢిల్లీలోని ఫెడరల్ ఏజెన్సీ కార్యాలయానికి చేరుకున్నారు. ఈ కేసులో ఆయనను గత నెలలో సీబీఐ ప్రశ్నించింది. సీబీఐ ఎఫ్ఐఆర్ ఆధారంగా మనీలాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ)లోని క్రిమినల్ సెక్షన్ల కింద ఈడీ ప్రత్యేక కేసు నమోదు చేసి మంగళవారం తేజస్వి యాదవ్ వాంగ్మూలాన్ని నమోదు చేసిందని వర్గాలు తెలిపాయి. తేజస్వి యాదవ్ ఎంపీ సోదరి మిసా భారతిని కూడా ఈ కేసులో ఈడీ మార్చి 25న ప్రశ్నించింది. అదే రోజు ఆయన సీబీఐ ఎదుట నిలదీశారు. లాలూ ప్రసాద్, బిహార్ మాజీ ముఖ్యమంత్రి రబ్రీ దేవిని సిబిఐ ప్రశ్నించడంతో, రెండు కేంద్ర ఏజెన్సీలు ఇటీవల ఈ కేసులో చర్య ప్రారంభించాయి. ఆర్జెడి చీఫ్ కుటుంబంపై ఈడీ దాడులు నిర్వహించింది. సోదాల అనంతరం కోటి రూపాయల లెక్కల్లో చూపని నగదు స్వాధీనం చేసుకున్నట్లు, 600 కోట్ల రూపాయల విలువైన నేరాలను గుర్తించినటు ఈడీ తెలిపింది.

## ప్రగతి వ్యతిరేక శక్తులన్నీ ఆప్‌కు వ్యతిరేకం : కేజ్రీవాల్

దేశ ప్రగతిని అడ్డుకోవాలనుకునే 'దేశ వ్యతిరేక శక్తులన్నీ' ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్)కి వ్యతిరేకంగా ఉన్నాయని ఆ పార్టీ జాతీయ కన్వీనర్ అరవింద్ కేజ్రీవాల్ మంగళవారం ఇక్కడ అన్నారు. 10 సంవత్సరాల స్వల్ప వ్యవధిలో జాతీయ పార్టీగా ఆప్ కొత్తగా సంపాదించిన హోదాను అద్భుతమైన, నమ్మశక్యం కాని విజయంగా అభివర్ణించిన కేజ్రీవాల్, దానితో పాటు భారీ బాధ్యతను కూడా తీసుకు వస్తున్నట్లు చెప్పారు. భారతదేశాన్ని ప్రపంచంలోనే నంబర్ వన్ దేశంగా మార్చేందుకు ఆప్‌లో చేరాలని ప్రజలను కోరారు.

## డిబ్రూగఢ్ జైలుకు అమృతపాల్ సహాయకుడు

రాడికల్ బోధకుడు అమృతపాల్ సింగ్ సహాయకుడు పాపల్‌ప్రీత్‌ను మంగళవారం అసోంలోని డిబ్రూగఢ్ జైలుకు పంపారు. అమృత్‌పాల్‌ను గురువుగా పరిగణిస్తున్న పాపల్‌ప్రీత్ సింగ్‌ను సోమవారం అమృత్‌సర్ జిల్లాలో పట్టుకుని జాతీయ భద్రతా చట్టం కింద నిర్బంధించారు. డిప్యూటీ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ (డీఎస్పీ) సంజీవ్ కుమార్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల బృందం మంగళవారం పాపల్‌ప్రీత్ సింగ్‌తో కలిసి అస్సాంలోని డిబ్రూగఢ్ జైలుకు నగరం నుంచి బయలుదేరింది.

## ఆర్ఎస్ఎస్ కవాతుకు అనుమతి : సుప్రీంకోర్టు

రాష్ట్రంలో ఆర్ఎస్ఎస్‌కు కవాతు నిర్వహించేందుకు అనుమతిస్తూ ఫిబ్రవరి 10న మద్రాసు హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులపై తమిళనాడు ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్లపై మార్చి 27న అత్యున్నత న్యాయస్థానం తన తీర్పును రిజర్వ్‌లో ఉంచింది. రాష్ట్రవ్యాప్తంగా ఆర్ఎస్ఎస్ రూట్ మార్చ్‌లు, బహిరంగ సభలను అనుమతించడాన్ని పూర్తిగా వ్యతిరేకించడం లేదని తమిళనాడు ప్రభుత్వం మార్చి 3న సుప్రీంకోర్టుకు తెలిపింది. అయితే ప్రతి వీధి లేదా ప్రాంతంలో వీటిని నిర్వహించలేమని ఇంటెలిజెన్స్ నివేదికలను ఉదహరించింది. ఫిబ్రవరి 10న మద్రాస్ హైకోర్టు డివిజన్ బెంచ్ గతేడాది సెప్టెంబర్ 22 నాటి ఉత్తర్వును పునరుద్ధరించింది. ఇది ఆర్ఎస్ఎస్ ప్రాతినిధ్యాన్ని పరిగణనలోకి తీసుకుని షరతులు లేకుండా కార్యక్రమాలు నిర్వహించడానికి అనుమతివ్వాలని తమిళనాడు పోలీసులను ఆదేశించింది. ఆర్ఎస్ఎస్ ఈవెంట్లను ఇండోర్ లేదా పరివేష్టిత ప్రదేశంలో నిర్వహించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్త రూట్ మార్చ్‌లపై షరతులు విధించిన హైకోర్టు సింగిల్ జడ్జి బెంచ్ 2022 నవంబర్ 4న జారీ చేసిన ఉత్తర్వును పక్కన పెట్టింది.

## యూట్యూబర్ పిటిషన్‌పై సుప్రీంకోర్టు ఆదేశం



తనపై నమోదైన ఎఫ్ఐఆర్‌లను కలపాలని కోరుతూ దక్షిణాది రాష్ట్రంలో వలస కూలీలపై దాడికి పాల్పడినట్లు నకిలీ వీడియోలను ప్రసారం చేసినందుకు అరెస్టయిన యూట్యూబర్ దాఖలు చేసిన పిటిషన్‌పై సుప్రీంకోర్టు మంగళవారం తమిళనాడు, బిహార్‌ల నుండి ప్రతిస్పందనలను కోరింది. జస్టిస్ కృష్ణ మురారి, జస్టిస్ సంజయ్ కరోల్‌లతో కూడిన ధర్మాసనం కేంద్రం, తమిళనాడు, బిహార్ ప్రభుత్వాలకు నోటీసులు జారీ చేసింది. మనీష్ కశ్యప్ దాఖలు చేసిన పిటిషన్‌పై వారంలోగా సమాధానం ఇవ్వాలని కోరింది. ఈ కేసు విచారణను ఏప్రిల్ 21కి వాయిదా వేసింది.

## టీఎంసీ రాజ్యసభ సభ్యుడి రాజీనామా



తృణముల్ కాంగ్రెస్ (టీఎంసి) రాజ్యసభ ఎంపీ, గోవా మాజీ ముఖ్యమంత్రి లుయిజిన్హో ఫలేరో పార్లమెంటు ఎగువ సభకు రాజీనామా చేసినట్లు పార్టీ వర్గాలు మంగళవారం తెలిపాయి. గోవాలో చాలా కాలంగా పార్టీ వ్యవహారాలకు దూరంగా ఉన్న ఫాలీరోను టిఎంసి నాయకత్వం రాజ్యసభకు రాజీనామా చేయమని ఒత్తిడి చేసింది. 2022 అసెంబ్లీ ఎన్నికల్లో ఫటోర్డా నుంచి గోవా ఫార్వర్డ్ పార్టీకి చెందిన విజయ్ సర్దేశాయ్‌పై పోటీ చేసేందుకు నిరాకరించడంతో మమతా బెనర్జీ నేతృత్వంలోని పార్టీ ఫలీరోతో కలత చెందిందని పార్టీ వర్గాలు తెలిపాయి. కోస్తా రాష్ట్రంలో టిఎంసి బాగా ప్రచారం చేసినప్పుడు, 2026 వరకు పదవీకాలం ఉన్న రాజ్యసభ ఎంపీ అర్పితా ఘోష్‌ను నిష్క్రమించమని కోరింది. 2021లో ఫాలీరోను ఎగువ సభకు పంపింది.

చైతన్యరథం
https://www.telugudesam.org/

వచ్చే 2024 ఎన్నికల్లో అధ్యక్ష పదవికి తన పోటీ విషయంలో అధికారికంగా ప్రకటించడానికి ఏమీలేదు. అభ్యర్థి ఎవరైనా ప్రచారం చేసేందుకు అభ్యంతరం లేదు. నేను పదవికి పోటీ చేయవచ్చు.

-జో బైడెన్, అమెరికా అధ్యక్షుడు



# వెస్ట్‌బ్యాంకులో మంత్రులు సహా ఇజ్రాయెలీలు నిరసన

## ఉద్రిక్తత, రాళ్లదాడి: పలువురికి గాయాలు

జెరుసెలెం - అక్రమిత వెస్ట్ బ్యాంక్‌లోని టపువాచ్ జంక్షన్ నుంచి ఇజ్రాయెలీ సెటిలర్ అవుట్‌పోస్ట్ ఎవ్యాటర్ వరకు నిరసన ప్రదర్శన నిర్వహించడంతో ఆ ప్రాంతంలో ఉద్రిక్తతలు పెరిగాయి. ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు మితవాద ప్రభుత్వంలోని మంత్రులు సహా వేలాది మంది ఇజ్రాయెలీలు, అంతర్జాతీయ చట్టం ప్రకారం చట్టవిరుద్ధమని భావించే స్థావరాలకు మద్దతుగా వెస్ట్ బ్యాంక్‌లోని ఖాళీ చేసిన యూదుల అవుట్‌పోస్ట్‌కు సోమవారం వెళ్లారు. ఇజ్రాయెలీలు, పాలస్తీనియన్ల మధ్య ఉద్రిక్తతలు పెరగడంతో పస్కా సెలవు వారంలో ఇజ్రాయెల్ జెండాలు, మతపరమైన పాటలు, నినాదాలతో దేశవ్యాప్తంగా ఉన్న



ఇజ్రాయెల్‌లు ఎవ్యతార్ అవుట్‌పోస్ట్‌కు వెళ్లారు. సమీపంలోని బీటాలో రాళ్లు రువ్వుతున్న పాలస్తీనియన్ నిరసనకారులపై ఇజ్రాయెల్ దళాలు రబ్బరు బుల్లెట్లు, టియర్ గ్యాస్ ప్రయోగించాయి. 17 మంది రబ్బరు బుల్లెట్లతో, మరో ఇద్దరు టియర్ గ్యాస్‌కు గాయపడ్డారని పాలస్తీనా రెడ్ క్రెసెంట్ తెలిపింది. గత జనవరి నుంచి 90 మందికి పైగా పాలస్తీనియన్లు, కనీసం 19 మంది ఇజ్రాయిలీలు, విదేశీయులు మృతిచెందారు. నెతన్యాహు క్యాబినెట్‌లోని భద్రతా చీఫ్ ఇటమార్ బెన్-గ్విర్ ఇజ్రాయెల్ ప్రదర్శనలో ఇలా అన్నారు: 'నేను జాతీయ గార్డును ఏర్పాటు చేయడానికి ఎందుకు ఒత్తిడి చేస్తున్నానో ఇప్పుడు వారికి అర్థమైంది.' రాజకీయ ప్రత్యర్థులు దళం ఒక సెక్టారియన్ మిలీషియాగా మారుతోందని ఆందోళన వ్యక్తం చేయడంతో బెన్-గ్విర్‌కు నెతన్యాహు నేరుగా ఆదేశం ఇవ్వడాన్ని నిలిపివేశారు. 1967 యుద్ధంలో జోర్డాన్ నుంచి స్వాధీనం చేసుకున్న వెస్ట్ బ్యాంక్‌లోని యూదుల స్థావరాలను అంతర్జాతీయ చట్టాన్ని ఉల్లంఘించినట్లు చాలా దేశాలు చూస్తాయి. ఇజ్రాయెల్ దీనిని వివాదాస్పదం చేస్తోంది. డిసెంబరు చివరిలో అధికారం చేపట్టిన తీవ్రవాద ఇజ్రాయెల్ ప్రభుత్వం స్వతంత్ర రాజ్యం కోసం పోరాడుతున్న యూదులకు మద్దతునిస్తోంది.

# రష్యాకు ఈజిప్ట్ 40 వేల రాకెట్ల రహస్య సరఫరా

కైరో - వాషింగ్టన్ పోస్ట్ ద్వారా లభించిన లీకైన అమెరికన్‌ఇంటెలిజెన్స్ పత్రాల ప్రకారం, కొనసాగుతున్న రష్యా-ఉక్రెయిన్ యుద్ధంలో రష్యాకు సహకరించేందుకు ఈజిప్ట్ రహస్యంగా దాదాపు 40,000 రాకెట్లను ఉత్పత్తి చేసి రవాణా చేయాలని ప్రణాళిక వేసింది. ఈజిప్ట్ అధ్యక్షుడు అబ్దెల్ ఫట్టా ఎల్-సిసి తన ఉన్నత సైనిక అధికారులతో సమావేశాన్ని నిర్వహించారని, అందులో రష్యాకు ఫిరంగి గుండ్లు, గన్‌పౌడర్లను అందించడంపై చర్చించారని కూడా అవుట్‌లెట్ తెలిపింది. ఎల్-సిసి పశ్చిమ దేశాలతో సమస్యను నివారించడానికి మొత్తం ఆయుధ సరఫరాను సిద్ధం చేసి ఉంచాలని అధికారులను కోరారు. ఈ పరిణామం అమెరికా అధికారులను, రాజకీయ నాయకులను దిగ్భ్రాంతికి గురి చేసింది. ఇదే నిజమైతే, ఈజిప్టుతో తమ సంబంధాల గురించి పునరాలోచించుకోవలసిన ఉంటుందని జూనియర్ సెనేటర్ క్రిస్ మర్ఫీ అవుట్‌లెట్‌తో అన్నారు. జాతీయ భద్రతా మండలి ప్రతినిధి జాన్ కిర్బీ పత్రాల చెల్లుబాటును నిర్ధారించడానికి నిరాకరించారని ఫాక్స్ న్యూస్ తెలిపింది. ఇది మధ్యప్రాచ్యం



మరియు ఉత్తర ఆఫ్రికాలో దాని సన్నిహిత మిత్రులలో ఒకటైన ఈజిప్టుతో అమెరికా సంబంధాన్ని ప్రభావితం చేస్తుంది. యుఎస్ విదేశాంగ మంత్రి బ్లింకెన్ జనవరి చివరలో కైరోలో ఎల్-సిసితో సమావేశమయ్యారు. ఆ తర్వాత విదేశాంగ శాఖ ఒక ప్రకటన విడుదల చేసింది. ఉక్రెయిన్‌కు సంఘీభావం తెలిపేందుకు ఈజిప్టు సంసిద్ధత వ్యక్తంచేసిందని ఆ ప్రకటన సారాంశం. అమెరికా అధ్యక్షుడు జో బిడెన్ కూడా గతేడాది నవంబర్‌లో ఈజిప్ట్ వెళ్లి ఎల్-సిసిని కలిశారు. యుద్ధంపై ఈజిప్టు త వైఖరికి ఈజిప్టు అధ్యక్షుడిని ఆయన అభినందించారు.

## అబార్షన్ పిల్ నిషేధాన్ని స్తంభనకు అమెరికా అప్పీలు

వాషింగ్టన్ - విస్తృతంగా ఉపయోగించే అబార్షన్ పిల్, మైఫెప్రిస్టోన్‌ను నిషేధించే ఫెడరల్ జడ్జి తీర్పును స్తంభింపజేయాలని అమెరికా కోరుతోంది. ఎఫ్‌డీఏ రెండు దశాబ్దాల నాటి ఔషధాన్ని ఆమోదించడాన్ని మాజీ అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నియమించిన న్యాయమూర్తి మాథ్యూ కాక్స్‌మరిక్ తోసిపుచ్చారు. అధ్యక్షుడు జో బైడెన్ నిషేధంపై పోరాడతానని ప్రతిజ్ఞ చేశారు. మహిళల నుంచి ప్రాథమిక




స్వేచ్ఛను తీసివేయడంలో ఇది అపూర్వమైన చర్యని బైడెన్ ప్రభుత్వం పేర్కొంది.

## చైనాలో మానవ హక్కులపై యుఎస్ ఆందోళన

చైనాలోని ఇద్దరు ప్రముఖ మానవ హక్కుల న్యాయవాదులు జు జియాంగ్, డింగ్ జియాక్సీలు 'రాజ్యాధికారాన్ని అణగదొక్కారనే అభియోగంపై పదేళ్లు జైలు శిక్ష అనుభవించిన తర్వాత మానవ హక్కుల కోసం యుఎన్ హై కమిషనర్ వోల్కర్ టర్క్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. టర్క్ వారి శిక్ష అంతర్జాతీయ మానవ హక్కుల చట్టానికి విరుద్ధంగా ఉందని పేర్కొన్నారు. న్యాయమైన విచారణలు, తగిన ప్రక్రియ హక్కుల కోసం పిలుపునిచ్చింది.

## బలూచిస్థాన్‌లో బాంబు పేలుడు

పాకిస్థాన్‌లోని బలూచిస్థాన్ ప్రావిన్స్‌లో సోమవారం శక్తిమంతమైన బాంబు పేలుడు సంభవించి ఇద్దరు పోలీసులు సహా నలుగురు దుర్మరణం పాలయ్యారు. 18 మంది గాయపడ్డారు. క్వెట్టా నగరంలోని షహ్రాహ్ ఎ ఇక్బాల్‌లో ఖాందారీ బజార్ దగ్గర నిలిపి ఉంచిన పోలీసు వాహనం సమీపంలో పేలుడు సంభవించినట్లు డాన్ దినపత్రిక తెలిపింది. భద్రతా సిబ్బందే లక్ష్యంగా ఈ పేలుడు సంభవించినట్లు ఎస్ఎస్‌పీ ఆపరేషన్స్ కెప్టెన్ (విశ్రాంత) జొహెయిబ్ మొహసిన్ తెలిపారు.

## ఇరాన్‌లో 'హిజాబ్' వేట!



టెహ్రాన్ - 22 ఏళ్ల మహ్సా అమినీ మరణించిన దాదాపు సంవత్సరం తర్వాత ఇరాన్‌లో హిజాబ్ వ్యతిరేక నిరసనలు తీవ్రమయ్యాయి, అయితే నిరసనలపై అణిచివేత కూడా ఉంది. దేశంలో తప్పనిసరి హిజాబ్ నిబంధనలు ఉల్లంఘించే మహిళల సంఖ్య పెరుగుతోందని శిక్షించే ప్రయత్నంలో, ఇరాన్‌లోని అధికారులు ఇప్పుడు మహిళలను పర్యవేక్షించడానికి కెమెరాలను వ్యవస్థాపించారు. వాటి ద్వారా హిజాబ్ లేకండా బహిరంగంగా కనిపించే మహిళలకు జరిమానా విధిస్తున్నారు. హిజాబ్ లేకుండా గుర్తించిన మహిళలకు పరిణామాల గురించి హెచ్చరికలు అందుతాయని ఇరాన్ పోలీసు దళం శనివారం ప్రకటించింది. మహిళలపై కఠినమైన అణిచివేత ఉన్నప్పటికీ, చాలామంది ఇప్పటికీ తప్పనిసరి హిజాబ్ నియమాన్ని ధిక్కరిస్తున్నారు. గత సంవత్సరం నిరసనలు ప్రారంభమైనప్పటి నుంచి హిజాబ్ అనుకూల న్యాయవాదులు ద్వారా మహిళలను వేధింపులకు గురిచేస్తున్న వీడియోలు సోషల్ మీడియాలో వెల్లువెత్తుతున్నాయి. కొద్దిరోజుల క్రితమే ఓ వ్యక్తి అంగీకట్టని ఇద్దరు మహిళలపై పెరుగు పోస్తున్న వీడియో ట్విట్టర్‌లో వైరల్‌గా మారింది. గత వారం, ఇరాన్ యొక్క సైన్స్, రీసెర్చ్ అండ్ టెక్నాలజీ మంత్రిత్వ శాఖ దాని పరిధిలోకి వచ్చే అన్ని విశ్వవిద్యాలయాలు, ఉన్నత విద్యా కేంద్రాలు కఠినమైన దుస్తుల కోడ్‌కు కట్టుబడి లేని మహిళా విద్యార్థులను బహిష్కరిస్తాయని తెలిపింది.

చైతన్యరథం

బాలింతలు రైస్‌కు బదులుగా బార్లీ, బ్రౌన్‌రైస్ తీసుకుంటే ఆరోగ్యానికి చాలా మంచిదని డాక్టర్లు చెబుతున్నారు. సీజనల్ ఫ్రూట్స్, ఆకుకూరలు, మెంతులను ప్రతిరోజు ఏదో ఒక రూపంలో తీసుకోవాలంటున్నారు.



https://www.telugudesam.org/



# 'తోడుగా మా తోడుండి'

## అందరినోటా.. కొమురమ్మ పాట...

బలగం సినిమా 'తోడుగా మా తోడుండి' పాట విన్న వారెవరికైనా కళ్లు చెమర్చడం ఖాయం. సినిమాలోనే కాదు.. నిజజీవితంలోనూ కొమురమ్మ వృత్తి అదే! బుడగ జంగాల గాయకురాలామె. తెలంగాణలోని దుగ్గొండి ఈమెది. భర్త మొగిలయ్యతో కలిసి తంబూర, దిమ్మెస వాయిస్తూ పాటలు పాడుతుంది. 'నీకు ఇదే జీవనాధారం అవుతుంది నేర్చుకో..' అని వాళ్లమ్మ పట్టుబట్టి దిమ్మెస వాయించడం నేర్పారట. అక్షరజ్ఞానం లేదు కానీ జీవితాలను చదివారామె. ఊరూరా తిరుగుతూ వేషాలు కట్టి ప్రదర్శించేవారు. ప్రత్యేక కార్యక్రమాలు, చావులు, దినాలప్పుడు అప్పటికప్పుడు పాటకట్టి పాడతారు. కుటుంబ అనుబంధాలు, విలువలను గుర్తుకు తెచ్చేలా సాగే ఈమె పాట విన్నవాళ్లెవరికైనా కంటతడి పెట్టిస్తుంది. దూరమైన బంధాల్ని పాటతో కలిపిన సందర్భాలూ ఎన్నో. వీళ్ల గురించి ఎవరి ద్వారానో విని దర్శకుడు వేణు అవకాశమిచ్చారు. ఆ చిత్రం చివర్లో భర్తతో కలిసి పాడిన పాట ప్రేక్షకులందరినీ కదిలించింది. ఈమెని ప్రపంచానికీ పరిచయం చేసింది.

హెల్ప్ డెస్క్

## సహజ పద్ధతులతో స్ట్రెచ్‌మార్క్‌ని హైడ్ చేయొచ్చు!

కొన్ని సహజ చిట్కాల్ని ఉపయోగించి చర్మంపై ఏర్పడిన స్ట్రెచ్ మార్క్స్ కొంత వరకు కనిపించకుండా చేయచ్చంటున్నారు నిపుణులు. నిమ్మరసంలో కొద్దిగా పంచదార, కొన్ని చుక్కల కొబ్బరినూనె లేదా ఆలివ్ నూనె కలిపి మిశ్రమంలా తయారుచేసుకోవాలి. దీన్ని పొట్టపై రాసి కాసేపు నెమ్మదిగా మర్దన చేసుకోవాలి. ఇలా చేయడం వల్ల చర్మకణాలకు రక్తప్రసరణ జరిగి అక్కడి చర్మం ప్రకాశవంతంగా మారుతుంది. తద్వారా స్ట్రెచ్ మార్క్స్ కొంత వరకు తగ్గే అవకాశం ఉంటుంది. ఈ చిట్కాను ప్రతిరోజూ పాటించడం వల్ల మంచి ఫలితాన్ని పొందచ్చు. కలబంద సైతం స్ట్రెచ్ మార్క్స్ కలబంద గుజ్జుని చర్మానికి రాసి పావుగంట తర్వాత గోరువెచ్చని నీటితో కడిగేయాలి. ఇలా రోజూ చేయడం ద్వారా చర్మంపై ఏర్పడిన స్ట్రెచ్ మార్క్స్ నెమ్మదిగా తగ్గిపోవడం గమనించచ్చు.

# నోరూరించే మామిడిలో పోషకాలు పుష్కలం!

హెల్దీ ఫుడ్

మామిడిపండ్లను ఇష్టపడని వారెవరుంటారు. వేసవి వస్తే వెంటనే గుర్తొస్తాయి.. మామిడిలో వందల రకాలుంటాయి. బంగినపల్లి, రసాలు, తోతాపురి ఇలా ఒకదానికి మించి మరొకటి ఎంతో రుచిగా ఉంటాయి. రుచే కాదు పోషకాలూ ఎక్కువే! మామిడి పండ్లను తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలున్నాయి. యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ బారిన పడకుండా కాపాడతాయి. ఇందులో ఉండే విటమిన్ సి, ఫైబర్, పెక్టిన్ వంటివి శరీరంలో కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గిస్తాయి. ఒక పండు తినగానే కడుపు నిండిపోయినట్టు అనిపిస్తుంది. దాంతో త్వరగా ఆకలి వేయదు. అలా బరువు తగ్గించడంలోనూ మామిడి సాయపడుతుంది. విటమిన్ ఎ కళ్లను ఆరోగ్యంగా ఉంచుతుంది. ఫైబర్ జీర్ణవ్యవస్థను మెరుగుపరిచి సంబంధిత వ్యాధులను నివారిస్తుంది. రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఏకాగ్రత, జ్ఞాపకశక్తిని అభివృద్ధి చేస్తుంది. ఈ పండులో ఐరన్ శాతం కూడా ఎక్కువే. మామిడి పండ్లే కాదండోయ్! మామిడాకులు కూడా మనకు మేలు చేస్తాయి. మధుమేహంతో ఇబ్బంది పడుతున్న వారు అయిదు ఆకులను నీళ్లలో ఉడకబెట్టి వాటిని రాత్రంతా నానబెట్టాలి. ఉదయాన్నే పరగడుపున తీసుకుంటే మధుమేహం అదుపులోకి వస్తుంది. చూశారా మనం ఎంతగానో ఇష్టపడి తినే మామిడిపండు వల్ల ఎన్ని లాభాలున్నాయో.. మీరూ తినేయండి మరి..



హెల్ప్ డెస్క్

## వేసవిలో పెదాలపై ప్రత్యేక శ్రద్ధ అవసరం

మాయిశ్చరైజర్‌లు, లిప్‌బామ్‌లు చలికాలంలో మాత్రమే రాయాలనే అపోహ చాలామందికి. కానీ వేసవిలోనూ పెదాలు డీహైడ్రేట్ అవుతాయి. కాబట్టి లిప్‌బామ్‌లు వాడటం తప్పనిసరి. అలాగే ఎస్‌పీఎఫ్ 15 ఉన్నవి ఎంచుకుంటే ఇంకా మంచిది. దీంతో పెదాలకు కావల్సినంత తేమ అందుతుంది. పిగ్మెంటేషన్ సమస్యా ఉండదు. ఉదయాన్నే పళ్లు తోముకున్న తర్వాత ఆ బ్రష్‌తో సున్నితంగా పెదాలపై రుద్దాలి. దాంతో పెదవులపై నిర్జీవంగా ఉన్న చర్మం తొలగిపోతుంది. అలాగే రక్తసరఫరా కూడా వృద్ధి చెందుతుంది. అప్పుడప్పుడూ పెరుగు, పాల మీగడ కొద్దిగా వేలితో తీసుకొని నిదానంగా పెదవులపై స్క్రబ్ చేయాలి. పగుళ్లు తగ్గడమే కాక అందంగా మారతాయి. వారంలో రెండు మూడు సార్లైనా పెదవులకు స్క్రబ్ ఉపయోగించాలి. ఒక గిన్నెలో తేనె, పంచదార ఒక చెంచా చొప్పున తీసుకొని కలుపుకోవాలి. దాంతో పెదాలపై మృదువుగా రుద్ది కాసేపయ్యాక కడిగేయాలి. తరచూ చేస్తే పెదవులు మెరిసిపోతాయి.

# చిత్రం

చైతన్యరథం
https://www.telugudesam.org/



'కొత్తదారుల్లో ప్రయాణించడమే నాకు ఇష్టం. నటిగా ప్రతిభా సామర్థ్యాల్ని నిరూపించుకోవాలని నిరంతరం తపిస్తాను. "ఆదిపురుష్' చిత్రంలో జానకి పాత్రలో నటిస్తున్నా, అదొక జీవితకాల అనుభవం.'

- కృతిసనన్.



2

వకీల్‌సాబ్ 2 స్క్రిప్ట్ వర్క్ కొనసాగుతుందని సర్‌ప్రైజ్ వార్త అందించాడు డైరెక్టర్ వేణుశ్రీరామ్. త్వరలోనే సినిమా ఉంటోందని సర్‌ప్రైజ్ వార్త చెప్పాడు.



## 'శాకుంతలం' గురించి సమంత చెప్పిన క్రేజీ థింగ్స్

సమంత తన ఇన్‌స్టాలో శాకుంతలం సినిమాకు సంబంధించి 5 క్రేజీ థింగ్స్‌ను పంచుకుంది. సమంతకు పూలు అంటే ఎలర్జీనట. ఈ సినిమా కోసం చేతికి, మెడకి వాటిని చుట్టుకున్నందుకు ఆమెకు దద్దుర్లు వచ్చాయట. అవి కూడా టాటూలాగా కనిపించాయని సమంత తెలిపింది. ఆరు నెలలు అవి అలాగే ఉండిపోయాయని చెప్పింది. తన పాత్రకు సమంత తెలుగు, తమిళ, హిందీ భాషల్లో స్వయంగా డబ్బింగ్ చెప్పింది. సెట్‌లో చాలా కుందేళ్లు ఉండేవని ఒకటి తనని కరిచిందని సమంత చెప్పింది. పాటలో ఆమె ధరించిన లెహెంగా బరువు 30 కేజీలని తెలిపింది. ఆ లెహెంగా బరువుకు సామ్ ఫ్రేమ్ నుంచి పక్కకు వెళ్లడంతో.. కెమెరా మ్యాన్ గట్టిగా అరిచేవాడట. 'నేను వెళ్లడం లేదు.. లెహంగానే నన్ను లాక్కుని వెళ్తోంది' అని సమంత కూడా గట్టిగానే సమాధానం ఇచ్చేదట. దీంతో సెట్ అంతా నవ్వులు కురిసేవని సమంత చెప్పింది. 'శాకుంతలం'లో కనిపించే జుట్టు ఒరిజినల్ కాదంటూ చెప్పింది.



## రియల్ లైఫ్‌లోనూ హీరోగా ఉండాలంది అమ్మ : లారెన్స్

రాఘవ లారెన్స్ హీరోగా నటించిన 'రుద్రుడు' చిత్రం ప్రీ రిలీజ్ ఈవెంట్‌ను సోమవారం హైదరాబాద్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా లారెన్స్ మాట్లాడుతూ.. "నా ప్రతి సినిమా ఫ్యామిలీ ఎంటర్‌టైన్‌మెంట్‌గా ఉండాలని చూసుకుంటా. యాక్షన్‌కూ పెద్దపీట వేస్తా. 'రుద్రుడు'లో అన్ని కమర్షియల్ హంగులు ఉంటాయి. నేను ఈ చిత్రంలో నటించేందుకు ముఖ్య కారణం మదర్ సెంటిమెంట్ ఉండడం. 'నువ్వు తెరపై హీరోగా కనిపించడం కాదు.. నిజ జీవితంలో హీరోగా ఉండాలి' అని మా అమ్మ నాకు ఎప్పుడూ చెబుతుంటుంది. నా సినిమాలు విజయం సాధించాలని కోరుకునే మీ అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు.పేద విద్యార్థుల చదువుకు, శస్త్ర చికిత్సలకు నా వంతు సాయం చేస్తుంటా. నాపై ఇంతటి అభిమానం చూపిస్తున్నందుకు థాంక్స్" అని లారెన్స్ పేర్కొన్నారు.

# క్రీడలు

ఇండియన్ ప్రీమియర్ లీగ్ మే 28 వరకు జరగనుంది.



## అందుకే బ్యాటింగ్ నిదానంగా చేశా : కేఎల్ రాహుల్

సోమవారం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో లఖ్‌నవూ కెప్టెన్ కేఎల్ రాహుల్ తన బ్యాటింగ్ విధానాన్ని సమర్థించుకున్నాడు. తానెందుకు నిదానంగా బ్యాటింగ్ చేయాల్సి వచ్చిందో తెలిపాడు. ఈ మ్యాచ్‌లో రాహుల్ 20 బంతుల్లో కేవలం 18 పరుగులే చేసి 12వ ఓవర్లో ఔటయ్యాడు. జట్టు కష్టాల్లో ఉన్నప్పుడు తన ప్రదర్శనతో అండగా నిలవలేకపోయాడు. వెనువెంటనే వికెట్లు పడిపోవడంతో జాగ్రత్తగా బ్యాటింగ్ చేయాల్సి వచ్చిందని, పరిస్థితిని బట్టి ఆడానని కేఎల్ వివరించాడు.

### ఐపీఎల్‌లో నేటి మ్యాచ్‌లు

చెన్నై x రాజస్థాన్
చెన్నై- రా.7.30

# ఆఖరి బంతికి హైడ్రామా.. తప్పిదాలతో ఓడిన ఆర్సీబీ!



ఆర్సీబీతో జరిగిన హైఓల్టేజ్ మ్యాచ్‌లో చివరకు లక్నో సూపర్ జెయింట్స్ విజయం సాధించింది. మార్కస్ స్టొయినిస్ (30 బంతుల్లో 65), నికోలస్ పూరన్ (19 బంతుల్ల 62) చెలరేగడంతో ఆర్సీబీ నిర్దేశించిన భారీ లక్ష్యం చిన్నబోయింది. అంతకుముందు టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన ఆర్సీబీ టాప్-3 బ్యాటర్లు చెలరేగడంతో 212 పరుగుల భారీ స్కోరు చేసిన సంగతి తెలిసిందే. ఈ మ్యాచ్‌లో చివరి బంతికి పెద్ద డ్రామానే జరిగింది. అప్పటికే లక్నో జట్టు 9 వికెట్లు కోల్పోయింది. క్రీజులో ఆవేష్ ఖాన్, రవి బిష్ణోయి ఉన్నారు. చివరి బంతికి ఒక్క పరుగు అవసరం ఉంది. దీంతో హర్షల్ పటేల్ బౌలింగ్ చేసే సమయంలో నాన్‌స్ట్రైకర్ ఎండ్‌లో ఉన్న రవి బిష్ణోయి క్రీజు వదిలి ముందుకు వెళ్లిపోయాడు. ఇది చూసిన హర్షల్ పటేల్.. అతన్ని మన్కడింగ్ చేద్దామని ప్రయత్నించాడు. అయితే బంతి వికెట్లను తాకలేదు. అతను వికెట్లను మిస్ చేశాడు. ఇలా వికెట్లను మిస్ చేసి ముందుకు వెళ్లిపోయిన హర్షల్ వెంటనే వెనక్కు తిరిగి వికెట్లను కూల్చాడు. అయితే అప్పటికే అతను బౌలింగ్ క్రీజ్ దాటేయడంతో అంపైర్ దాన్ని నాటౌట్‌గా ప్రకటించాడు. ఆ తర్వాత హర్షల్ చివరి బంతి వేశాడు. దాన్ని కొట్టడంలో ఆవేష్ ఖాన్ విఫలమయ్యాడు. అయితే వికెట్ కీపర్ దినేష్ కార్తీక్ ఆ బంతిని కలెక్ట్ చేయడంలో తడబడ్డాడు. బంతిని కలెక్ట్ చేసి త్రో వేయడంలో అతను విఫలం అవడంతో.. ఆవేష్ ఖాన్ పరుగుకు వెళ్లిపోయాడు. బిష్ణోయి డైవ్ చేసి మరీ రన్ పూర్తి చేశాడు. దీంతో చివరి బంతికి లక్నో విజయం సాధించింది. స్టొయినిస్, పూరన్ సహా బ్యాటర్లు అందరూ హర్షల్ పటేల్ బౌలింగ్‌లో భారీ షాట్లు ఆడుతున్నారు. ఒకప్పుడు స్లో బాల్స్‌తో బ్యాటర్లను ఇబ్బంది పెట్టిన హర్షల్.. ఇప్పుడు మరీ ఎక్కువగా వాటిపై ఆధారపడి తన కెరీర్ నాశనం చేసుకుంటున్నాడని కొందరు నిపుణులు కూడా అంటున్నారు.

చైతన్యరథం

# పూర్వవైభవం ఎంతో దూరంలో లేదు: టిటిడిపి శ్రేణులతో కాసాని



- విబేధాలు వీడి పార్టీ బలోపేతం కోసం కృషి చేయండి
- ఎన్టీఆర్ భవన్ లో మిర్యాలగూడ, జూబ్లీహిల్స్ నియోజకవర్గ నాయకులతో సమావేశం

తెలుగు జాతి ఉన్నంత వరకు తెలుగుదేశం పార్టీ వారి గుండెల్లో ఉంటుందని తెలంగాణ తెలుగుదేశం అధ్యక్షుడు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విభజన అనంతరం ఏర్పడిన నిస్తేజం తొలగిపోయి మరలా టీడీపీకి పూర్వ వైభవం రావడం ఎంతో దూరం లేదన్నారు. మంగళవారం టీడీపీ రాష్ట్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో మిర్యాలగూడ, జూబ్లిహిల్స్, అసెంబ్లీ నియోజకవర్గాల నాయకులు కాసాని జ్ఞానేశ్వర్ ను కలిశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్టీఆర్, చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో తెలుగుదేశం ప్రభుత్వాలు చేసిన అభివృద్ధి, సంక్షేమం పథకాలను నేటికీ తెలంగాణ ప్రజలు మర్చిపోలేదన్నారు. ప్రజలు కష్టాల్లో ఉన్నపుడు సంక్షేమ పాలన అంటే ఇది అని చేసి చూపించిన పార్టీ తెలుగుదేశం అని, కానీ ఓట్ల కోసం నేటి ప్రభుత్వాలు అవసరం లేకున్నా సంక్షేమ పథకాలను అమలు చేస్తూ ప్రజలపై అప్పుల భారం మోపుతున్నాయని విమర్శించారు. కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ ప్రభుత్వాల పనితీరును చూసిన ప్రజలు మాకు మళ్ళీ తెలుగుదేశం పాలనలో మంచి రోజులు రావాలని కోరుకుంటున్నారని అన్నారు. తాజాగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమానికి ప్రజల నుండి వస్తున్న అనూహ్య స్పందన ఇందుకు నిదర్శనమన్నారు. ప్రజలు తెలుగు దేశం పార్టీని ఆశీర్వదిస్తున్నపుడు పార్టీ నాయకులు విభేదాలను వీడి కలిసిపోవాలని జ్ఞానేశ్వర్ సూచించారు. భిన్నాభిప్రాయాలు ఎక్కడైనా సహజమే అని, కానీ పార్టీ నాయకుల్లో, శ్రేణుల్లో ఐక్యత తప్పనిసరిగా ఉండాలన్నారు. ఒకరిపై ఒకరు ఫిర్యాదులు కాకుండా పార్టీ బలోపేతం కోసం నాయకులందరూ కలిసి పని చేయాలని, పార్టీ క్రమశిక్షణను విధిగా పాటించాలని ఆదేశించారు. పార్టీ బలోపేతం కోసం చేపడుతున్న ఇంటింటికి టీడీపీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మిర్యా లగూడ నియోజకవర్గ నాయకులకు, కార్యకర్తలను ఆదేశించారు. ప్రజా సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూనే ఎన్టీఆర్, చంద్రబాబు పాలనలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలు, చేసిన మేలును ప్రజల్లోకి తీసుకుపోవాలని పార్టీ నాయ కులకు కాసాని జ్ఞానేశ్వర్ సూచించారు. సమావేశంలో జాతీయ అధికార ప్రతినిధి జ్యోత్స్న,రాష్ట్ర మీడియా కో-ఆర్డినేటర్ బియ్యని సురేష్, రాష్ట్ర నాయకులు ఆరీఫ్, మిర్యాలగూడ నియోజకవర్గ నాయకులు కాసుల సత్యం, జడ రాములు యాదవ్, ధీరవత్ మాన్యా నాయక్, ముక్కెర అంజిబాబు, ఎండి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉట్నూరులో ఇంటింటికి తెలుగుదేశం



రాష్ట్ర పార్టీ అధ్యక్షులు శ్రీ కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ గారి ఆదేశంతో ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని ఆదిలాబాద్ పార్లమెంటులోని ఖానాపూర్ నియోజకవర్గం ఉట్నూరు మండల కేంద్రంలో ఈ రోజున ఇంటింటికి కార్యక్రమంలో భాగంగా కరపత్రాలను అందజేస్తూ టిడిపి చేసిన అభివృద్ధి కార్యక్రమాలను వివరిస్తూ ఇంటింటికి తిరిగి కార్యక్రమాన్ని నిర్వహించారు. టిడిపి చేసిన అభివృద్ధికి ఆకర్షితులై వైయస్సార్ సిపి నుండి పార్టీలో జాయిన్ అయినా జుగునకే సునీత, నందు చెందేకర్, విజయ్, రంభ తదితరులు పార్టీలో చేరారు. వీరికి కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన ఆదిలాబాద్ పార్లమెంటు అధ్యక్షుడు గుల్లపల్లి ఆనంద్. ఈ కార్యక్రమం లో పార్లమెంటు ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి రాజేశ్వర్, పెరుగు ఆత్మారాం, రాష్ట్ర ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు పవర్ దేవిదాస్, వైయస్సార్సీపి నుండి పార్టీలో జాయిన్ అయినా శ్రీమతి సునీత జుగునకే, నందు చందేకర్ పార్లమెంటు కార్యనిర్వాహక కార్యదర్శి పరమారి సురేష్, ఖానాపూర్ నాయకులు సాయి ప్రసాద్ , దయానంద్, ఆకుల నారాయణ , రవి, రంభ, విజయ్ తదితరులు పాల్గొన్నారు.



సమాజంలో కులవ్యవస్థ నిర్మూలన, స్త్రీ, పురుషులకు సమాన హక్కుల కోసం ఎంతగానో పోరాడిన సామాజిక విప్లవ యోధుడు, సంఘ సంస్కర్త, మహాత్మా జ్యోతీరావ్ పూలే గారి 196వ జయంతి సందర్భంగా, సైనిక్‌పూరి లోని వారి విగ్రహానికి ఘననివాళు లు అర్పించిన తెలుగు యువత, మల్కాజ్‌గిరి పార్లమెంట్ అధ్యక్షులు సాయి నాగార్జున తదితరులు.

## ఘనంగా పూలే జయంతి



సమాజంలో కులవ్యవస్థ నిర్మూలన, స్త్రీ, పురుషులకు సమాన హక్కుల కోసం ఎంతగానో పోరాడిన సామాజిక విప్లవ యోధుడు, సంఘ సంస్కర్త, మహాత్మా జ్యోతీరావ్ పూలే గారి 196వ జయంతి సందర్భంగా ఈ రోజు నాగర్ కర్నూల్ పార్లమెంటు వనపర్తి జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో తెలుగుదేశం పార్టీ నాగర్ కర్నూల్ పార్లమెంటు అధ్యక్షులు బి.రాములు, వనపర్తి పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు నందిమల్ల అశోక్, వనపర్తి మాజీ జెడ్పిటిసి సభ్యులు ఏర్పుల వెంకటయ్య యాదవ్, జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘననివాళు లు అర్పించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ఎన్టీఆర్ ఫ్యాన్స్ అసోసియేషన్ సభ్యులు టిడిపి గౌస్, నాగర్ కర్నూల్ పార్లమెంటు సంయుక్త కార్యదర్శి మహ్మద్ దస్తగిర్, తెలుగుదేశం పార్టీ తెలుగు మహిళ రాష్ట్ర నాయకురాలు శ్రీమతి నందిమల్ల శారద, మహమ్మద్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.



నల్గొండ జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మహాత్మా జ్యోతిరావు పూలే 197 వ జయంతి కార్యక్రమం నల్గొండ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఎల్. వి. యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశా జ్యోతి అయిన ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఆనాడు బడుగు, బలహీన,దళిత వర్గాలకు విద్య సామాజిక అభివృద్ధి కోసం సొంతంగా పాఠశాలలు ఏర్పాటు చేసి ఎంతో మందికి చదువు నేర్పించిన మహనీయుడు. ఆయన ఆశయ సాధన కోసం ఎన్టీఆర్ తెలుగు దేశం పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేయడం జరిగింది. అయిన బాటలో శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారు తెలుగు దేశం పార్టీని ముందుకు తీసుకెళ్లడం జరుగుతుంది. ఈ కార్యక్రమంలో బొంత రమేష్, కూరెళ్ల విజయ్ కుమార్, గుండు వెంకటేశ్వర్లు, గోగు నాగరాజు,కొండేటి దయాకర్, వీర్ల పరమేష్ తదితరులు పాల్గొన్నారు.